TELANGANA SHASANA SABHA TELTEL/2016/68867

తెలంగాణ
# శాసనసభ

ఎడిటర్ పి. రాజేష్

తెలుగు దినపత్రిక





Published from Hyderabad, Rangareddy, Nalgonda, Mahabubnagar, Khammam | సంపుటి : 2 | సంచిక : 71 | పేజీలు : 8 | ఆదివారం 11 ఆగస్టు 2024 | వెల : 4/-

## ఆరోగ్యశ్రీ కార్డు కోసం
# కసరత్తు

**ఆరోగ్య శ్రీ కార్డుల ఎంపికకు మార్గదర్శకాల తయారీ కోసం త్వరలోనే ఓ కమిటీ**

- ఎవరిని అర్హులుగా ఎంపిక చేయాలి? పాత కార్డుల అప్‌డేట్, కొత్త పేర్లు ఎంట్రీ, సవరణలు వంటి అంశాలపై ఈ కమిటీ అధ్యయనం
- రేషన్ కార్డుతో లింక్ కట్ చేస్తూ అందరికీ స్కీమ్ వర్తించేలా నిబంధనలు ఎలా ఉండాలి? అనే అంశాలపై ఈ కమిటీ స్పష్టమైన మార్గదర్శకాలను తయారు చేస్తుందని అంచనా
- ఇన్‌కమ్ సర్టిఫికేట్ ద్వారా గుర్తిస్తూనే, ఫీల్డ్ లెవల్ కమిటీ ద్వారా ఎంక్వయిరీలు



హైదరాబాద్

ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీపై ప్రభుత్వ ఆదేశాల మేరకు వైద్యారోగ్య శాఖ కసరత్తు చేస్తున్నది. ఆరోగ్య శ్రీ కార్డుల ఎంపికకు మార్గదర్శకాల తయారీ కోసం త్వరలోనే ఓ కమిటీని నియమించనున్నారు. ఈ కమిటీ మార్గదర్శకాలను తయారు చేయనున్నది. ఎవరిని అర్హులుగా ఎంపిక చేయాలి? పాత కార్డుల అప్‌డేట్, కొత్త పేర్లు ఎంట్రీ, సవరణలు వంటి అంశాలపై ఈ కమిటీ అధ్యయనం చేయనున్నది. దీంతో పాటు రేషన్ కార్డుతో లింక్ కట్ చేస్తూ అందరికీ స్కీమ్ వర్తించేలా - మిగతా3లో

# టీటీడీపీలో పాత కమిటీల రద్దు

- త్వరలో గ్రామస్థాయి నుంచి పార్టీ నిర్మాణంపై ఫోకస్
- యువకులకు, బీసీలకు పెద్దపీట
- సభ్యత్వ నమోదు ప్రక్రియ తర్వాతనే టీటీడీపీ అధ్యక్షుడి ఎన్నిక ఉంటుందని వెల్లడి
- ఏపీ, తెలంగాణలలో ఒకేసారి కొత్త కమిటీలు ఏర్పాటు చేయాలని నిర్ణయం



హైదరాబాద్

తెలంగాణలో భవిష్యత్‌లో అధికారంలోకి రావడమే లక్ష్యమని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. త్వరలో గ్రామస్థాయి నుంచి పార్టీ నిర్మాణంపై ఫోకస్ పెడతానని అన్నారు. 15 రోజుల్లో తెలంగాణలో సభ్యత్వ నమోదు ప్రక్రియ ప్రారంభిస్తున్నట్లు చంద్రబా బు తెలిపారు. యువకులకు, బీసీలకు పెద్దపీట వేస్తామని అన్నారు. సభ్యత్వ నమోదు ప్రక్రియ తర్వాతనే టీటీడీపీ అధ్యక్షుడి ఎన్నిక ఉంటుందని వెల్లడించారు. టీటీడీపీ ముఖ్యనాయకుల సమావేశంలో చంద్రబాబు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. - మిగతా3లో

## హైడల్ ప్రాజెక్టుల్లో గరిష్ట
# విద్యుత్ ఉత్పత్తికి చర్యలు

- విద్యుత్ ఉత్పాదనకు సరిపడా బొగ్గు నిల్వలు అందుబాటులో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి
- ప్రజల అవసరాలకు అనుగుణంగా మనమంతా నిబద్ధతతో, మనసుపెట్టి పనిచేయాలి
- నిర్లక్ష్యానికి, అలసత్వానికి, ఆలస్యానికి తావు ఇవ్వొద్దు
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



హైదరాబాద్

కృష్ణా, గోదావరి నదీ పరివాహక ప్రాంతాలతో పాటు ఇతర ప్రాంతాల్లో నమోదవుతున్న వర్షపాతాలను దృష్టిలో ఉంచుకుని జల విద్యుత్ కేంద్రాల్లో గరిష్ట విద్యుత్ ఉత్పత్తిని సాధించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని హైడల్ ప్రాజెక్టుల సీఈలను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు. మహాత్మ జ్యోతిరావు పూలే ప్రజా భవన్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క థర్మల్, హైడల్ విద్యుత్తు ఉత్పాదనకు సంబంధించిన ఆ శాఖల సీఈలతో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. థర్మల్ పవర్ ప్రాజెక్టులకు సంబంధించి ప్రతి ప్లాంట్‌లో కనీసం 17 రోజుల విద్యుత్ ఉత్పాదనకు సరిపడా బొగ్గు నిల్వలు అందుబాటులో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మనమంతా నిబద్ధతతో, మనసుపెట్టి పనిచేయాలన్నారు. నిర్లక్ష్యానికి, అలసత్వానికి, ఆలస్యానికి తావు ఇవ్వొద్దన్నారు. విద్యుత్ శాఖలో పని చేయడం అంటే ప్రజల కోసం నిరంతరం పనిచేయడమే. విద్యుత్ శాఖ అంటేనే 24/7 పనిచేసే అత్యవసర శాఖ అని - మిగతా3లో



# విలీన చర్చలు మాటే లేదు

- కేటీఆర్‌ను రేవంత్ రెడ్డి జైల్లో వేస్తారు
- కేంద్ర మంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు
- రేవంత్ పై నమ్మకం పోయిన రోజు నుండి కాంగ్రెస్‌తో జరగబోయేది యుద్ధమే
- కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటైనా బీజేపీ ధాటికి తట్టుకోలేనంతగా యుద్ధం చేస్తాం

## ఇల్లు పీకి పందిరి వేసిన చందంగా
# కేసీఆర్ నిర్వాకం

- కేసీఆర్‌ను నమ్ముకుంటే ఉన్న ఇల్లు పాయె... గుడిసె పాయె
- తక్షణమే కేసీఆర్ సొంతం గ్రామం చింతమడక లో పర్యటించాలని అధికారులకు ఆదేశాలు
- శేషజాలకు పోకుండా చింతమడకలో ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేస్తాం
- తన దృష్టికి వచ్చిన వెంటనే పేదోళ్ల కష్టాలపై స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి




హైదరాబాద్

ఎనకట ఒకడు ఉన్న ఇల్లు పీకి పందిరి వేసినట్టుగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పనితనం కూడా ఆలాగే ఉందని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విమర్శించారు. తన పుట్టినిల్లు అయిన చింత మడక గ్రామంలో సిఎం హోదాలో ఐదేళ్ల క్రితం డబుల్ బెడ్రూం ఇళ్లు కట్టిస్తానని పేదోళ్ల ఇండ్లన్నీ కూల్చి వేసి ఇప్పటివరకు వారికి నిలువ నీడ లేకుండా చేసారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశానికి దశ దిశ చూపిస్తా అని ప్రగల్పాలు పలికిన ఆయన ఉన్న ఉరోళ్లకే పంగ నామాలు పెట్టారని విమర్శించారు. "చింతమడకలో ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ - మిగతా3లో




## హైదరాబాద్‌లో
# జోయిటాస్

- అమెరికాలో మరో యూనివర్సిటీతో సీఎం రేవంత్ ఒప్పందం
- తెలంగాణలో స్టాన్ ఫోర్డ్ బయోడిజైన్ శాటి లైట్ సెంటర్‌ను ఏర్పాటు
- స్టాన్‌ఫోర్డ్ లాంటి ప్రఖ్యాత యూనివర్సిటీతో భాగస్వామ్యం పంచుకోవటం రాష్ట్ర యువత భవితకు కొత్త బాటలు



హైదరాబాద్

తెలంగాణకు పెట్టుబడుల వెల్లువ కొనసాగుతోంది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటన విజయవంతంగా కొనసాగుతోంది. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు అమెరికా లోని బడా కంపెనీలతో కాంగ్రెస్ ప్రభుత్వం ఒప్పందం కుదుర్చు కుంటోంది. ఇప్పటి వరకు మొత్తం 11 కంపెనీలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. మరిన్ని కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపిస్తున్నాయి. భారీ పెట్టుబడులే లక్ష్యంగా ముఖ్యమంత్రి అమెరికా టూర్ సక్సెస్‌గా కొనసాగుతోంది. యూఎస్‌లోని ప్రముఖ కంపెనీల అధినేతలు, ప్రతినిధులతో రేవంత్ బృందం వరుసగా సమావేశాలు నిర్వహి స్తూ ఒప్పందాలు కుదుర్చుకుంటున్నారు. - మిగతా3లో



## వర్గీకరణను నలుగురు సీఎంలు స్వాగతించారు

- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాప అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ
- వర్గీకరణ సాకారంలో మోదీ, అమిత్ షా పాత్ర ఎంతో ఉందని వ్యాఖ్య
- వర్గీకరణ అమలుకు రాష్ట్రాలు త్వరగా ముందుకు రావాలని విజ్ఞప్తి
- రాష్ట్రాలు త్వరగా అమలు చేసేలా మోదీ సూచించాలన్న మంద కృష్ణ

న్యూఢిల్లీ


ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలుకు రాష్ట్రాలు త్వరగా ముందుకు రావాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాప అధ్యక్షుడు - మిగతా3లో

# బీజేపీతో తాడో పేడోనా





**న్యూఢిల్లీ :** బిజెపి హై కమాండ్ తో జగన్ తాడోపేడోకు సిద్ధమయ్యారా? ఇక లాభం లేదని ఆ నిర్ణయానికి వచ్చారా? ఇండియా కూటమితో చేతులు కలపాలని చూస్తున్నారా? అందుకే పార్లమెంట్లో బిజెపి ప్రవేశపెట్టిన బిల్లును వ్యతిరేకించారు? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ఈ సార్వత్రిక ఎన్నికల ముందు వరకు బిజెపితో వైసిపి చెట్టాపట్టాలు వేసుకొని తిరిగింది. గత ఐదు సంవత్సరాలుగా బిజెపికి వైసిపి ఎనలేని సహకారం అందించింది. అవసరం ఉన్నా లేకున్నా కేంద్రం ప్రవేశపెట్టి బిల్లులకు మద్దతు తెలిపింది. ఏనాడు మారు మాట్లాడలేదు. అదే సమయంలో ఏపీలో ఉన్న రాజకీయ పరిస్థితులకు తగ్గట్టు కేంద్రం వైసీపీకి సాయం అందించేది. కానీ ఎన్నికల వ్యూహంలో భాగంగా టిడిపి తో జతకట్టింది బిజెపి. రాష్ట్రంలో టిడిపి కూటమిలో , కేంద్రంలో ఎన్డీఏలో పరస్పరం అధికారం పంచుకోవడంతో.. బిజెపి సైతం వైసీపీని దూరం పెట్టాల్సి వచ్చింది. అటు వైసీపీ సైతం ఏదో నిర్ణయం తీసుకోక అనివార్య పరిస్థితి. కేంద్రంలో కీలకంగా ఉన్న టిడిపి మాట కంటే.. తమను పరిగణలోకి తీసుకునే అవకాశం లేదని జగన్ ఒక నిర్ణయానికి వచ్చారు. అందుకే మొన్న ఇండియా కూటమి పార్టీలను సమీకరిస్తూ ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ధర్నా చేశారు. కాంగ్రెస్ మినహాయించి ఇండియా కూటమి పార్టీలన్నీ మద్దతు తెలిపాయి. జాతీయస్థాయిలో మారిన రాజకీయ పరిస్థితులు, ఏపీలో పార్టీ ఉనికికి జగన్ ఇండియా కోటమి వైపు అడుగులు వేయని పరిస్థితి ఏర్పడింది.ఎన్డీఏ ప్రభుత్వ సుస్థిరతకు తెలుగుదేశం పార్టీ కీలకం. ఆ పార్టీ గెలిచిన 16 పార్లమెంటు స్థానాలు ఎన్డీఏ కు అవసరం. అదే సమయంలో రాజ్యసభలో బిజెపి బలం తాత్కాలికంగా తగ్గింది. వైసిపి పదకొండు మంది రాజ్యసభ సభ్యుల అవసరం ఏర్పడింది. అయితే మొన్నటి అసెంబ్లీ ఎన్నికలతో బి జె డి బలం కూడా దూరమైంది. ఆ పార్టీకి 9 మంది రాజ్యసభ సభ్యులు ఉన్నారు. ఒడిస్సా అసెంబ్లీ ఎన్నికల్లో బీజేడిని విభేదించి ఒంటరిగా పోటీ చేసిన బిజెపి అధికారంలోకి వచ్చింది. అయితే తనను మోసం చేసి బిజెపి అధికారంలోకి వచ్చిందని బిజెడి కోపంగా ఉంది. అందుకే ఆ పార్టీ సైతం బిజెపికి దూరమైంది. వైసీపీ సైతం యూటర్న్ తీసుకోవడంతో ఎన్డీఏ ప్రభుత్వానికి చుక్కెదురు అయింది. రాజ్యసభలో బిజెపి మెజారిటీకి 12 ఎంపీ స్థానాలు దూరంగా ఉండడంతో కీలక బిల్లులకు మోక్షం కలగడం లేదు.మరో రెండు రాష్ట్రాల్లో ఎన్నికల సందర్భంగా రాజకీయ ప్రయోజనం కోసం.. బిజెపి వాక్ఫ్ చట్టాన్ని సవరించాలని ప్రయత్నిస్తోంది. అందుకు సంబంధించి బిల్లును రాజ్యసభలో పెట్టింది. అంతకంటే ముందు లోక్సభలో ఆ బిల్లుకు ఆమోదం లభించింది. అయితే ఇప్పటివరకు ఎన్డీఏకు సహకరించిన వైసిపి, బిజెడి వ్యతిరేకించాయి. అయితే లోక్ సభలో సంపూర్ణ బలం ఉండడంతో ఆ బిల్లు నెగ్గ కలిగింది. ఆ రెండు పార్టీలు వ్యతిరేకించడంతో కేంద్రానికి చుక్కెదురు అయ్యింది.అయితే ఈ పరిణామంతో జగన్ ఒక స్థిర నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. మరోవైపు పార్లమెంట్లో ఏపీ విషయంలో వైసీపీకి ఇండియా కూటమి పార్టీలు అండగా నిలుస్తున్నాయి. ఏపీలో అధికార కూటమితో శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయంటూ ఇండియా కూటమిక్ పార్టీల ఎంపీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితులు చూస్తుంటే జగన్ ఇండియా కూటమిలోకి వెళ్లడం దాదాపు ఖరారు అయినట్లు తెలుస్తోంది. అయితే వైసిపి వ్యవహార శైలి పై అనుమానం వచ్చిన కేంద్ర ప్రభుత్వం ముందస్తు వ్యూహం పన్నింది. ఆ బిల్లును జాయింట్ పార్లమెంటరీ కమిటీ పరిశీలనకు పంపింది. మరి కొద్ది రోజుల్లో రాజ్యసభ ఎన్నికలు జరగనుండడం.. బిజెపి బలం పెరగనుండడంతో ఈ నిర్ణయానికి వచ్చింది. అంతవరకు బిల్లు జాప్యానికి నిర్ణయం తీసుకుంది. వైసిపి ఒక నిర్ణయానికి రాగా.. బిజెపి సైతం వైసీపీ విషయంలో సీరియస్ గా ఆలోచన చేయడం ప్రారంభించింది.

# మరో ఆరో నెలలు అంతరిక్షంలోనేనా...



**న్యూయార్క్ :** అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వరుసగా మూడోసారి వెళ్లి రికార్డు సృష్టించింది. భారత సంతతికి చెందిన వ్యోమగామి సునీతా విలియమ్స్ గతంలో రెండుసార్లు ఆమె ఐఎస్ఎస్‌లోకి వెళ్లి వచ్చారు. ఎక్కువ సేపు అంత రిక్షంలో వాక్ చేసిన మహిళగా కూడా సునీతా విలియమ్స్ రికార్డు సృష్టించారు. తాజాగా ఆమె జూన్ 6వ తేదీన మూడో విడత అంతరిక్షంలోకి వెళ్లారు. మరో వ్యోమగామి బుచ్ విల్మోర్‌తో కలిసి వెళ్లారు. బోయింగ్ సంస్థ తయారు చేసిన స్టార్‌లైనర్ వ్యోమ నౌకలో వెళ్లారు. ఈ స్టార్‌లైనర్‌లో సాంకేతిక సమస్యల కారణంగా రెండు సార్లు కౌంట్‌డౌన్ నిలిపివేసింది నాసా. మూడోసారి జూన్ 6న స్టార్‌లైనర్‌లో ఇద్దరు వ్యోమగాములు ఐఎస్ఎస్‌కు బయల్దేరారు. ఐఎస్ఎస్‌కు చేరుకోకముందే.. స్టార్‌లైనర్‌లో నుంచి హీలియం లీక్ అవుతున్నట్లు నాసా గుర్తించింది. అయితే ఇద్దరూ క్షేమంగా గమ్యం చేరారు. 15 రోజుల్లో అంటే జూన్ 14న వారు తిరిగి భూమికి రావాల్సి ఉంది. కానీ స్టార్‌లైనర్‌కు చేపట్టిన మరమ్మతులు ఫలించడం లేదు. దీంతో ఇప్పటికీ వారు ఐఎస్ఎస్‌లోనే ఉన్నారు. సాంకేతిక కారణాలతో మరికొన్ని రోజులు అక్కడే ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. మరో ఆరు నెలలు అంటే వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకు ఆమె అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోనే ఉండనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు నాసా తాజాగా ఓ ప్రకటన విడుదల చేసింది.ఐఎస్ఎస్‌లో చిక్కుకుపోయిన సునీతా విలియమ్స్, బుచ్వ్ విల్మోర్‌పై రాకపై కీలక అప్‌డేట్ ఇచ్చింది. 'బోయింగ్ స్టారైనర్ తిరిగి భూమ్మీద ల్యాండ్ అయ్యేందుకు సురక్షితంగా లేకపోతే.. వ్యోమగాములను తీసుకొచ్చేందుకు ఎంచుకున్న ఆప్షన్లలో ఒకటి 2025 ఫిబ్రవరిలో ఉంది. అది కూడా స్పేక్స్ ఎక్స్ క్రూ డ్రాగన్ వ్యోమనౌకతో..' అని నాసా పేర్కొంది. దీన్నిబట్టి చూస్తుంటే సునీత, విల్మార్ మరో ఆరు నెలల పాటు ఐఎస్ఎస్‌లోనే ఉండే అవకాశాలు కన్పిస్తున్నాయి. వారిని తీసుకొచ్చేందుకు నాసా అన్ని ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. స్పేక్స్ క్రూ?9 మిషన్‌లో భాగంగా ఇద్దరు వ్యోమగాములతో క్రూ డ్రాగన్ను పంపించే అవకాశాలున్నాయి. ఈ ఏడాది సెప్టెంబరులో ఈ ప్రయోగం ఉండొచ్చని సమాచారం. ఈ వ్యోమనౌకతో వచ్చే ఏడాది ఫిబ్రవరిలో సునీత, విల్మోర్‌ను భూమ్మీదకు తీసుకురావాలని నాసా భావిస్తున్నట్లు సమాచారం.ఇక ఇద్దరినీ స్టార్‌లైనర్‌లో తీసుకురావాలా? లేదా క్రూ డ్రాగన్‌ను ఉపయోగించాలా? అన్నదానిపై వచ్చే వారం నాసా నిర్ణయం తీసుకోనున్నట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. వ్యోమగాములు అంతరిక్ష కేంద్రంలో సురక్షితంగానే ఉన్నారని, వారికి కావాల్సిన సౌకర్యాలు ఉన్నాయని నాసా తెలిపింది. అయితే, ఇలా ఎక్కువ రోజులు అంతరిక్ష కేంద్రంలో ఉంటే వీరికి అనారోగ్య సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఉందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇదిలా ఉంటే సునీతా విలియమ్స్ అంతరిక్షంలోకి వెళ్లడం ఇది మూడోసారి గతంలో 2006లో, 2012లో ఆమె అంతరిక్ష యాత్ర చేశారు. మొత్తం 50 గంటల 40 నిమిషాల పాటు స్పేస్‌వాక్ కూడా చేశారు. 322 రోజుల పాటు అంతరిక్షంలో గడిపారు. ఐఎస్ఎస్‌లో ఓసారి మారథాన్ కూడా చేశారు. ఈసారి అంతరిక్ష కేంద్రంలోకి వెళ్లగానే ఆమె ఆనందంతో డ్యాన్స్ చేసిన వీడియో వైరల్ అయ్యింది. కానీ, తిరిగి భూమికి రావడమే క్లిష్టంగా మారింది.

# హిమాచల్ ప్రదేశ్‌లో ఆకస్మిక వరదలు



హిమాచల్ ప్రదేశ్‌ను మరోసారి భారీ వర్షాలు ముంచెత్తాయి. ఈ వర్షాలకు ఆకస్మిక వరదలు సంభవించాయి. పలు చోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. శుక్రవారం సాయంత్రం నుంచి రాష్ట్రంలోని నహాన్‌లో అత్యధికంగా 168.3 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. ఆ తర్వాత సంధోల్‌లో 106.4మి,మీ, నగ్రోటా సూరియన్‌లో 93.2 మి.మీ, ధౌలకువాన్‌లో 67 మి.మీ, జుబ్బర్‌హట్టిలో 53.2 మి.మీ, కందఘహట్టిలో 45.6 మి.మీ వర్షపాతం నమోదైంది. భారీ వర్షానికి పలు ప్రాంతాలు అతలాకుతలమయ్యాయి. రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. వంతెనలు కొట్టుకుపోయాయి. విద్యుత్, నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ఇక ఈ వర్షాలకు రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడికక్కడ కొండచరియలు విరిగిపడుతున్నాయి. దీంతో ముందు జాగ్రత్తగా సుమారు 128 రోడ్లను అధికారులు మూసివేశారు రాష్ట్రంలో రానున్న రోజుల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రాంతీయ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. శనివారం (ఈరోజు) పలు ప్రాంతాల్లో ఉరుములు మెరుపులతో కూడిన భారీ నుంచి అతి భారీ వర్షాలు పడతాయని తెలిపింది. ఈ మేరకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఇక ఆగస్టు 16 వరకూ భారీ వర్షాలు పడే అవకాశం ఉండటంతో ఎల్లో అలర్ట్ జారీ చేసింది. మండి, సిర్మౌర్, సిమ్లా, కులు జిల్లాల్లోని పలు ప్రాంతాలకు వరద ముప్పు పొంచి ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. వరదలకు పంట పొలాలు, పలు నిర్మాణాలు దెబ్బతినే అవకాశం ఉందని తెలిపింది. వాతావరణ కేంద్ర హెచ్చరికలతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, నదులు, వాగులు, కొండ ప్రదేశాలకు వెళ్లొద్దని సూచించింది. కాగా, జూన్ 27 నుంచి ఆగస్టు 9 మధ్య కురిసిన వర్షాలకు రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 100 మందికిపైగా మరణించారు. అదేవిధంగా రూ.842 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు అధికారులు తెలిపారు.

## న్యాయమూర్తికి.. న్యాయవాదికి మధ్య వ్యత్యాసం ఉంటుంది



కోర్టుల్లో న్యాయమూర్తులు, న్యాయవాదుల పనితీరుపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. 'న్యాయమూర్తికి.. న్యాయవాదికి మధ్య వ్యత్యాసం ఉంటుంది. న్యాయమూర్తి ఎప్పుడూ తన 'పాదముద్రలను' ఇసుకపై వదిలివేస్తాడు. ఈ పాదముద్రలు న్యాయమూర్తితో రూపొందించబడ్డ రాతపూర్వక పదాలు. న్యాయవాది వాదనలు ఎంత ఎంత ఆకట్టుకునేలా ఉన్నా.. ఆ వాదనలు భవిష్యత్తు తరాలకు దూరమవుతాయి' అంటూ జస్టిస్ ఏపీ సేన్ చేసిన వ్యాఖ్యలను సీజేఐ గుర్తు చేశారు. దేశంలోని కోర్టుల్లో సాంకేతిక, ల్యాండ్‌స్కేప్‌పై జరిగిన జాతీయ కాన్ఫరెన్స్‌లో సీఐజే పాల్గొని మాట్లాడారు. '1998లో బాంబే హైకోర్టులో న్యాయమూర్తి పదవికి నన్ను ఆహ్వానించారు. దాన్ని అంగీకరించాలా? వద్దా? అనే విషయాన్ని నిర్ణయించుకోలేకపోయాను. ఈ విషయంలో చాలామంది విద్యావంతులను సంప్రదిం చాను. నేను సంప్రదించిన వారిలో జస్టిస్ ఏపీ సేన్ ఒకరు. ఏపీ సేన్ ఏడీఎం జబల్‌పూర్ కేసులో తీర్పు ఇచ్చారు. నాగ్‌పూర్‌లోని తన నివాసానికి నన్ను ఆహ్వానించారు. ఆ సమయంలో న్యాయమూర్తి పనితనానికి, న్యాయవాదికి మధ్య వ్యత్యాసం ఉంటుంది అని ఆయన నాతో అన్నారు' అని సీజీఐ గుర్తు చేసుకున్నారు. సీజేఐ చేసిన ఈ వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. ఇటీవల సీజేఐ మహారాష్ట్రకు చెందిన ఓ కేసులో న్యాయవాదిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. శివసేన, ఎన్‌సీపీ పార్టీలకు చెందిన ఎమ్మెల్యేలపై అనర్హత వేయాలంటూ దాఖలైన కేసులను త్వరగా విచారించాలంటూ న్యాయవాది పదేపదే సుప్రీంకోర్టు ధర్మాసనాన్ని విచారణ ఆలస్యమవుతుందని.. ముందుగాలే విచారించాలని.. విచారణ తేదీలను ప్రకటించాలని కోరగా.. సీజేఐ న్యాయవాదిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కోర్టుకు ఆదేశాలు జారీ చేయొద్దని.. న్యాయవాదులు తమ స్థానంలో కూర్చుంటే తమ ఒత్తిడి తెలుస్తుందంటూ ఘాటుగా వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే.

## క్యాబినెట్ కొత్త సెక్రటరీగా సీనియర్ ఐఏఎస్ టీవీ సోమనాథన్



నరేంద్ర మోదీ ప్రభుత్వం సీనియర్ ఐఏఎస్ డాక్టర్ టీవీ సోమనాథన్‌ను క్యాబినెట్ కొత్త సెక్రటరీగా నియమించింది. ప్రస్తుతం ఆయన భారత ఆర్థిక కార్యదర్శిగా ఉన్నారు. డాక్టర్ సోమనాథన్ తమిళనాడు కేడర్‌కు చెందిన 1987 బ్యాచ్ %ఐూూ% అధికారి. దేశంలోని పలు శాఖల్లో సోమనాథన్ కీలక పాత్ర పోషించారు. ఏప్రిల్ 2015 నుంచి ఆగస్టు 2017 వరకు ప్రధానమంత్రి కార్యాలయంలో కూడా పనిచేశారు. లాక్‌డౌన్ సమయంలో టీవీ సోమనాథన్ కీలక పాత్ర పోషించారు. సోమనాథన్‌కు పరిపాలనా సేవలలో సుదీర్ఘ అనుభవం ఉంది. ఎన్నో ముఖ్యమైన పదవుల్లో పనిచేశారు. ఆర్థిక మంత్రిత్వ శాఖలో చేరడానికి ముందు ఆయన ప్రధాన మంత్రి కార్యాలయంలో ఉన్నారు. ఇది కాకుండా ఆయన బడ్జెట్ మేకింగ్ టీమ్‌లో కూడా పాల్గొన్నారు. అయితే రాజీవ్ గౌబా 2019 నుంచి క్యాబినెట్ సెక్రటరీ పదవిలో పనిచేస్తున్నారు. ఈ క్రమంలోనే రాజీవ్ గౌబాకు పొడిగింపు లభించకపోవడంతో సీనియర్ సోమనాథన్ క్యాబినెట్ సెక్రటరీగా రెండేళ్ల పదవి కాలానికి ఎంపికయ్యారు.

## అనంత్‌నాగ్‌లో భద్రతా బలగాలు, ఉగ్రవాదుల మధ్య ఎదురుకాల్పులు.. ఇద్దరు సైనికులకు గాయాలు



జమ్మూకశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా అహ్లాన్ గడోల్ ప్రాంతంలో శనివారం భద్రతా బలగాలు, ఉగ్రవాదులకు మధ్య ఎదురు కాల్పులు చోటు చేసుకున్నాయి. కోకెర్‌నాగ్ ప్రాంతంలో ఉన్న అహ్లాన్ గడోల్‌లో ఉగ్రవాద జాడ గురించి పోలీసులకు పక్కా సమాచారం అందింది. ఈ క్రమంలో భద్రతా బలగాలు సంఘటనా స్థలానికి చేరుకొని సెర్చ్ ఆపరేషన్‌ను ప్రారంభించాయి. భద్రతా బలగాల రాకను పసిగట్టిన ఉగ్రవాదులు భద్రతా సిబ్బందిపైకి కాల్పులు జరిపారు. భద్రతా బలగాలు సైతం దాడులను తిప్పికొడు తున్నాయి. సంఘటనా స్థలంలో ఇద్దరు ఉగ్రవాదులు దాక్కున్నట్లుగా సమాచారం. పారిపోకుండా భద్రతా బలగాలు వారిని దిగ్బంధించాయి. అయితే, ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో ఇద్దరు సైనికులకు గాయాలైనట్లు సమాచారం. వారిని వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం భద్రతా బలగాలు, ఉగ్రవాదుల మధ్య కాల్పులు జరుగుతున్నాయని జమ్మూ కశ్మీర్ పోలీసులు తెలిపారు. మరిన్ని వివరాలు ఇంకా తెలియాల్సి ఉందని పేర్కొన్నారు. ఇటీవల అనంత్‌నాగ్‌లో భక్తులపై ఉగ్రవాదులు దాడి చేసిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో తొమ్మిది మంది మృతి చెందగా.. 40 మంది వరకు గాయపడ్డారు. 2021 నుంచి జమ్మూ ప్రాంతంలో జరిగిన ఉగ్రవాద ఘటనలో 52 మంది భద్రతా సిబ్బంది సహా 70 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. ఉగ్రవాదులు సరిహద్దుల నుంచి భారత్‌లోకి చొరబడేందుకు నిత్యం ప్రయత్నిస్తున్నారు. వారి ప్రయత్నాలను భద్రతా బలగాలు తిప్పికొడుతున్నాయి. భారత్‌లో చొరబడేందుకు ఉగ్రవాదులకు పాక్ ఆర్మీ, ఐఎస్ఐ సహకారం అందిస్తున్నాయి.

## 'నిజాయితీకి ప్రతీక.. అరవింద్ కేజ్రీవాల్'

**న్యూఢిల్లీ :** ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ త్వరలో జైలు నుంచి విడులవుతారని ఆ పార్టీ ఎమ్మెల్యే, మాజీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోడియా ఆశాభావం వ్యక్తం చేశారు. అరవింద్ కేజ్రీవాల్ నిజాయితీకి ప్రతీక అని ఈ సందర్భంగా ఆయన అభివర్ణించారు. అలాంటి ఆయన్ని దెబ్బ తీసేందుకు సీబీఐ, ఈడీ వంటి దర్యాప్తు సంస్థలను మోదీ వినియోగించుకుంటుందని ఆరోపించారు. అందులోభాగంగానే కేంద్రంలోని మోదీ సర్కార్.. ఆప్ నేతలపై తప్పుడు కేసులు నమోదు చేసి జైలుకు పంపుతుందని ఆయన మండిపడ్డారు.

**పార్టీ శ్రేణుతో సిసోడియా భేటీ.. రాజ్‌ఘాట్‌కు వెళ్లి..**

శనివారం న్యూఢిల్లీలోని ఆప్ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో మనీశ్ సిసోడియా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి మాట్లాడారు పార్టీ కార్యక్తరలే తమకు నిజమైన బలమన్నారు. తనకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడం.. నియంత పాలనకు చెంప పెట్టు అని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా తన బెయిల్‌పై వాదనలు కొనసాగించిన తన తరఫు న్యాయవాది అభిషేక్ సింగ్ మను సింఘ్వీపై ప్రశంసల వర్షం కురిపించారు. అంతకుముందు న్యూఢిల్లీ రాజ్‌ఘాట్‌లోని మహాత్మ గాంధీ సమాధిని మనీశ్ సిసోడియా సందర్శించి.. ఘనంగా నివాళు లర్పించారు. అలాగే కన్నాట్ ప్లేస్‌లోని హనుమాన్ దేవాలయాన్ని సైతం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆశీస్సులు అందుకున్నారు.

**నో బెయిల్.. 17 నెలలు జైల్లోనే..**

గతేడాది ఫిబ్రవరి 26వ తేదీన ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి హోదాలో మనీశ్ సిసోడియాను ఈడీ అరెస్ట్ చేసింది. తీహాడ్ జైలుకు తరలించారు. అనంతరం ఇదే కేసులో ఆయనపై సీబీఐ కేసు నమోదు చేసింది. ఆ క్రమంలో బెయిల్ కోసం ఆయన పలుమార్లు కోర్టులను ఆశ్రయించారు. అయినా. ఫలితం లేకుండా పోయింది. దీంతో ఆగస్ట్ 9వ తేదీన సుప్రీంకోర్టు..మనీశ్ సిసోడియాకు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. దీంతో ఆయన శుక్రవారం విడుదలయ్యారు.

# హైదరాబాద్‌లో జోయిటాస్

-మొదటిపేజీ తరువాయి

తాజాగా.. కాంగ్రెస్ ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి కాలిఫోర్నియా లోని స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ ముందుకు వచ్చింది. సీఎం రేవంత్ రెడ్డి, పరిశ్రమలు వాణిజ్య శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు నేతృత్వంలోని ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం శనివారం నాడు స్టాన్ ఫోర్డ్ యూనివర్సిటీని సందర్శించింది. స్టాన్ ఫోర్డ్ బైర్స్ సెంటర్ ఫర్ బయోడిజైన్ విభాగంలోని సీనియర్ ప్రతినిధులతో సమావేశమైంది. ఈ సందర్భంగా హెల్త్ కేర్‌లో కొత్త ఆవిష్కరణలు, విద్య, నైపుణ్య అభివృద్ధి అంశాలపైనే ప్రధానంగా చర్చించారు. రాష్ట్రంలో ఏర్పాటు చేసే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ, న్యూ లైఫ్ సైన్సెస్ యూనివర్సిటీలో భాగస్వామ్యం పంచుకోవాలని ప్రభుత్వం వారిని ఆహ్వానించింది. పరస్పరం అధునాతన పరిజ్ఞానాన్ని పంచుకునే కార్యక్రమాలతో పాటు ఉమ్మడిగా పరిశోధనలు నిర్వహించాలనే అభిప్రాయాలు ఈ సమావేశంలో వ్యక్తమయ్యాయి.

**బయోడిజైన్ ఆవిష్కరణలు..**

తెలంగాణలో స్టాన్ ఫోర్డ్ బయోడిజైన్ శాటి లైట్ సెంటర్‌ను ఏర్పాటు చేసే సాధ్యాసాధ్యాలపై చర్చలు జరిగాయి. స్టాన్‌ఫోర్డ్ అధ్వర్యంలో జరిగే బయోడిజైన్ ఆవిష్కరణలను రాష్ట్రంలో అకడమిక్, హెల్త్ కేర్ విభాగాలకు అనుసంధానం చేయాలని తన ఆలోచనలను ముఖ్యమంత్రి ఈ సందర్భంగా వారితో పంచుకున్నారు. ఈ సమావేశం అనంతరం రేవంత్ ప్రభుత్వానికి తగిన సహకారం అందిస్తామని యూనివర్సిటీ లోని బయోడిజైన్ విభాగం అధిపతులు డాక్టర్ అనురాగ్ మైరాల్, డాక్టర్ జోష్ మాకోవర్ ప్రకటించారు. తమ ఆసక్తిని వ్యక్తం చేస్తూ సీఎంకి లేఖను అందించారు. భారీ వైద్య పరికరాల పరిశ్రమను అభివృద్ధి చేసేందుకు రాష్ట్రం ప్రభుత్వం దృష్టి సారించిందని, దీంతో యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని ప్రస్తావించారు. వైద్య పరికరాల విద్య, కొత్త ఆవిష్కరణలకు తమ మద్దతు ఉంటుందని ఆ లేఖలో ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**హెల్త్ కేర్ రంగంలో నైపుణ్యాల కోసం..**

ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... స్టాన్‌ఫోర్డ్ లాంటి ప్రఖ్యాత యూనివర్సిటీతో భాగస్వామ్యం పంచుకోవటం రాష్ట్ర యువత భవితకు కొత్త బాటలు వేస్తుందని



చెప్పారు. హెల్త్ కేర్ రంగంలో యువతకు నైపుణ్యాల అభివృద్ధిని అందించేందుకు స్టాన్‌ఫోర్డ్ భాగస్వామ్యం కోరినట్లు తెలిపారు. ఇప్పటికే దేశంలో పరిశ్రమలు, కొత్త ఆవిష్కరణల్లో రాష్ట్రం ముందంజలో ఉందని చెప్పారు. స్టాన్‌ఫోర్డ్ బయోడిజైన్ లాంటి ప్రపంచ స్థాయి విభాగాలు కలిసి వస్తే స్కిల్స్ డెవెలప్మెంట్‌లో ప్రభుత్వం ఆశించిన లక్ష్యం నెరవేరుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ భాగస్వామ్యం ఒక్క తెలంగాణ వృద్ధికే కాకుండా.. యావత్ ప్రపంచానికి హెల్త్ కేర్ రంగంలో కీలకంగా నిలుస్తుందని అన్నారు. స్టాన్ ఫోర్డ్ భాగస్వామ్యంతో తెలంగాణలో ఏర్పాటయ్యే యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, లైఫ్ సైన్సెస్ యూనివర్సిటీల లక్ష్యం నెరవేరుతుందని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. తెలంగాణలో లైఫ్ సైన్సెస్, హెల్త్‌కేర్ పరిశ్రమల వృద్ధికి మరో ముందడుగు పడుతుందని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు.

**హైదరాబాద్‌లో జోయిటిస్ ఇండియా కెపాబిలిటీ సెంటర్**

పంచంలో ప్రముఖ జంతు ఆరోగ్య సంస్థగా పేరొందిన జొయిటిస్ కంపెనీ హైదరాబాద్‌లో తమ కెపాబులిటీ సెంటర్ ను విస్తరించాలని నిర్ణయించింది. 2024 సెప్టెంబర్ నుంచి ఈ కార్యకలాపాలు ప్రారంభించాలని నిర్ణయించింది. దీంతో వందలాది మందికి కొత్త ఉద్యోగాలు లభిస్తాయి. హైదరాబాద్‌లోని జొయిటిస్ ఇండియా కెపాబిలిటీ సెంటర్‌ను విస్తరించనున్నట్లు ప్రకటించింది. అమెరికా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబుతో పాటు అధికారుల బృందంతో కంపెనీ ప్రతినిధులు సమావేశమయ్యారు.

హైదరాబాద్‌లో తమ జోయిటిస్ ఇండియా కెపాబిలిటీ సెంటర్‌ను విస్తరించే నిర్ణయాన్ని సీఎం రేవంత్ రెడ్డి స్వాగతించారు. తెలంగాణలో కొత్త ఆవిష్కరణలకు, వ్యాపార వృద్ధికి అపారమైన అవకాశాలున్నాయని సీఎం తెలిపారు. హైదరాబాద్ ను ప్రపంచ స్థాయి లైఫ్ సైన్సెస్ హబ్ గా తీర్చిదిద్దాలనే తమ ఆలోచనలకు ఈ పెట్టుబడులు దోహదపడుతాయన్నారు. వందలాది మందికి ఉద్యోగాలు లభిస్తాయన్నారు. ఫ్యూచరిస్టిక్ టెక్నాలజీలో జోయిటిస్ రంగ ప్రవేశం హైదరాబాద్ కు మరింత గుర్తింపు తెస్తుందని రేవంత్ రెడ్డి సంతృప్తి వ్యక్తం చేశారు. ఇండియాలో తమ కంపెనీ విస్తరణకు హైదరాబాద్ అనువైన ప్రాంతమని, తెలంగాణ ప్రభుత్వంతో భాగస్వామ్యం కావటం సంతోషంగా ఉందని జోయిటిస్ కంపెనీ చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ కీత్ సర్‌బాగ్ సీఎం బృందానికి తెలిపారు. తమ కంపెనీ విస్తరణ జంతు ఆరోగ్యానికి సంబంధించి సరి కొత్త సాంకేతిక ఆవిష్కరణలకు ఉపయోగపడుతుందని.. తెలంగాణలో అందుబాటులో ఉన్న ప్రపంచ స్థాయి ప్రతిభా వనరులను సద్వినియోగం చేసుకుంటామని జోయిటిస్ ఇండియా కెపాబిలిటీ సెంటర్ వైస్ ప్రెసిడెంట్ అనిల్ రాఘవ్ అన్నారు. ప్రపంచంతో పోటీ పడే సేవలందించటంతో పాటు రాష్ట్ర అభివృద్ధిలో పాలుపంచుకుంటామని హామీ ఇచ్చారు. జొయిటిస్ కంపెనీ విస్తరణ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న వనరులు, తమ ప్రభుత్వ విధానాలపై ఉన్న నమ్మకాన్ని ప్రతిబింబించిందని పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్?బాబు అన్నారు. రాబోయే సంవత్సరాల్లో కొత్త ఉద్యోగాలతో పాటు జంతు ఆరోగ్య సంరక్షణలో మెరుగైన ఫలితాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. హైదరాబాద్లో కంపెనీ విస్తరణకు ప్రభుత్వం తగిన సహకారం అందిస్తుందని శ్రీధర్ బాబు తెలిపారు. జొయిటిస్ కంపెనీ దాదాపు 70 సంవత్సరాలుగా జంతువుల అనారోగ్యం, రోగ నిర్ధారణ, నిరోధించే మార్గాలు, చికిత్స సంబంధిత అంశాలపై పని చేస్తోంది. జంతు సంరక్షణలో భాగంగా పశు వైద్యులు, పెంపుడు జంతువుల యజమానులు, రైతులకు అండగా నిలుస్తోంది. ఔషధాలతో పాటు వ్యాక్సిన్‌లు, రోగ నిర్ధారణలో కొత్త సాంకేతికత, ఆవిష్కరణలపై దాదాపు వంద దేశాలకు సేవలు అందిస్తోంది.

# విలీన చర్చలు మాటే లేదు

**హైదరాబాద్ :** కేటీఆర్‌ను రేవంత్ రెడ్డి జైల్లో వేస్తారనే నమ్మకం ఉందని.. తనతో సహా బీజేపీ కార్యకర్తలను కేటీఆర్ హింసించిన, జైల్లో వేసిన తీరును ఎవరూ మర్చిపోలేదని కేంద్ర మంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ బీజేపీ కార్యాలయంలో ఆయన మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్ఠి నిర్వహించారు. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. రేవంత్ పై నమ్మకం పోయిన రోజు నుండి కాంగ్రెస్ తో జరగబోయేది యుద్ధమేనని.. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటైనా బీజేపీ ధాటికి తట్టుకోలేనంతగా యుద్ధం చేస్తామని ప్రకటించారు. బీఆర్ఎస్ అవుట్ డేటెడ్ పార్టీ అని ఆ పార్టీతో పొత్తు లేదా విలీనం చర్చలు జరుగుతున్నాయని జరుగుతున్న ప్రచారం అంతా ఫేక్ అని బండి సంజయ్ స్పష్టం చేశారు. కవిత బెయిల్ కు, బీజేపీకి ఏం సంబంధమని .. సిసోడియాకు బెయిల్ వస్తే... బీజేపీకి సంబంధముందా అని ప్రశ్నించారు. కోర్టు విషయాలను పార్టీతో ముడిపెట్టడం సరికాదన్నారు. నిజాయితీగా పనిచేసే ఐఏఎస్ లకూ నేటికీ పోస్టింగ్ ఇవ్వడం లేదు.. బీఆర్ఎస్ కు కొమ్ముకాసిన ఐఏఎస్ లకే మళ్లీ మంచి పోస్టింగులిస్తున్నారని.. కాంగ్రెస్ కు, బీఆర్ఎస్ కు తేడా లేకుండా పోయిందన్నారు. అతి తక్కువ టైంలో ప్రజా వ్యతిరేకత చురగొన్న ఏకైక పార్టీ కాంగ్రెస్సేనన్నారు.



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ మధ్యే పోటీ ఉంటుందని బండి సంజయ్ స్పష్టం చేశారు. పంచాయతీలకు నిధులిచ్చే పరిస్థితి రాష్ట్ర ప్రభుత్వానికి లేదన్నారు. ఏకగ్రీవ పంచాయతీలకు కూడా ప్రోత్సహక నిధులివ్వడం లేదని.. కేంద్ర నిధులతోనే పంచాయతీలు నడుస్తున్నాయన్నారు. మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీ, జడ్పీటీసీలే మా బ్రాండ్ అంబాసిడర్లని.. ఏ పార్టీ గెలిస్తే పంచాయతీలు అభివృద్ధి అవుతాయనే గుండె మీద చేయి వేసుకుని ఆలోచించాలని పిలుపునిచ్చారు. పంచాయతీలకు కేంద్రమే నిధులిస్తోందని హరీష్ రావు ఇప్పటికైనా చెప్పడం శు భ పరిణామమన్నారు. హైదరాబాద్ చుట్టుపక్కల భూములు కొనుగోలు దందా బాధ్యతను కాంగ్రెస్ నేతకు అప్పగించిందన్నారు. అయితే తమ్ముడి కోసమే రేవంత్ రెడ్డి అమెరికా వెళ్లారనడం సరికాదని.. రాజకీయాల్లో విమర్శలు చేసేటప్పుడు హుందాగా వ్యవహరించాలని బీఆర్ఎస్‌కు సలహాలిచ్చారు. కాంగ్రెస్ లో లుకలుకలు మొదలయ్యాయని.. ఇతర పార్టీలను చీల్చి లాభం పొందాలనే ఆలోచన బీజేపీకి లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ కు ప్రజలు ఐదేళ్ల తీర్పు ఇచ్చారు.. ఐదేళ్లు అధికారాన్ని ఉంచుకుంటారా? వదులుకుంటారా? అనేది ప్రభుత్వ తీరుపై ఆధారపడి ఉందన్నారు. వక్ఫ్ బోర్డు వివాదంపైనా స్పందించారు. అసదుద్దీన్ ఒవైసీ.. ఎన్ని వక్ఫ్ బోర్డు భూములను కాపాడారో సమాధానం చెప్పాలన్నారు. ఒకచోట ఊరు ఊరంతా వక్ఫ్ బోర్డు భూములేనని చెప్పడం ఎంత వరకు న్యాయమని.. వక్ఫ్ బోర్డు భూములకు సంబంధించి ఎంత మంది పేద ముస్లింలకు ఇచ్చారో చెప్పగలరా అని ప్రశ్నించారు. వక్ఫ్ బోర్డు భూములను కాంగ్రెస్, ఎంఐఎం నేతలు చాలా చోట్ల కబ్జా చేశారని.. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ఆమోదం పొందితే... వాస్తవాలన్నీ బయటకు వస్తాయన్నారు. హైకమాండ్ ఎవర్నిబీజేపీ తెలంగాణ అధ్యక్షుడిగా నియమిస్తే వారి నేతృత్వంలో పని చేస్తామన్నారు.

## టీటీడీపీలో పాత కమిటీల రద్దు

-మొదటిపేజీ తరువాయి

టీటీడీపీలో పాత కమిటీలను రద్దు చేస్తూ చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకున్నారు. పార్లమెంట్, అసెంబ్లీ సెగ్మెంట్‌ల వారిగా ఉన్న కమిటీలను రద్దు చేశారు. ఏపీ, తెలంగాణలలో ఒకేసారి కొత్త కమిటీలు ఏర్పాటు చేయాలని చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. అనంతరమే తెలంగాణ టీడీపీ నూతన అధ్యక్షుడి ఎంపిక చేస్తారని సమాచారం. ఏపీ తరహాలోనే కష్టపడి పని చేయాలని కార్యకర్తలకు చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం చేశారు. ప్రతి నెల రెండో శనివారం, ఆదివారం తెలంగాణకు రానున్నారు. పార్టీ నిర్మాణం పైనే దృష్టి సారించనున్నారు.

**అపూర్వ స్వాగతం..**

కాగా, అంతకుముందు చంద్రబాబు ఎన్టీఆర్ ట్రస్ట్‌భవన్‌కు (%చీ= ןతీబర్ దీష్టుఝుఝఅ%) చేరుకున్నారు. అధినేతకు పసుపు తమ్ముళ్లు ఘన స్వాగతం పలికారు. పార్టీ కార్యకర్తలతో ఎన్టీఆర్ భవన్‌లో జోష్ వచ్చింది. ఈ సందర్భంగా తెలంగాణ టీడీపీ నేతలు చంద్రబాబును ఘనంగా సన్మానించారు. అధినేత రాకతో ఎన్టీఆర్ భవన్‌లో కోలాహలంగా మారింది. చంద్రబాబు జూబ్లీహిల్స్‌లోని తన నివాసం నుంచి ట్రస్ట్ భవన్‌కు టీటీడీపీ నేతల ర్యాలీతో బయల్దేరారు. ఏపీ సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత రెండోసారి టీడీపీ భవన్‌కి చంద్రబాబు వచ్చారు. అనంతరం తెలంగాణ నేతలతో బాబు భేటీ అయ్యారు. టీటీడీపీ నూతన అధ్యక్షుడు, పార్టీ బలోపేతంతో పాటు.. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ, సభ్యత్వ నమోదుపై చంద్రబాబు చర్చలు జరపనున్నట్లు సమాచారం. ఈ సమావేశంలో చంద్రబాబు కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశాలు ఉన్నాయి.

# ఇల్లు పీకి పందిరి వేసిన చందంగా కేసీఆర్ నిర్వాకం

-మొదటిపేజీ తరువాయి

రూమ్ ఇండ్ల నిర్మించి ఇస్తానని 22 జులై 2019 లో ఆర్భాటంగా ప్రకటించారు. పెద్ద సారు చేసిన ప్రకటనను నమ్మి తమ ఇళ్లను, గుడిసెలను అక్కడి నిరుపేదలు సర్కారుకు అప్పగించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం వాటిని కూల్చి వేశారు. ఆనాటి ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటన మేరకు లబ్ధిదారులను గుర్తించి 1909 ఇళ్లను అధికారులు మంజూరు చేశారు. కానీ 1215 ఇళ్ల ను నిర్మించడానికి మాత్రమే కాంట్రాక్టర్లు ఒప్పందం చేసుకున్నారు. 694 ఇళ్లకు అగ్రిమెంట్ జరగలేదు, నిర్మాణ పనులు ప్రారంభం కాలేదు, గత ఏడాది డిసెంబర్ నాటికి నాలుగు సంవత్సరాల లో 1103 ఇళ్ల ను మాత్రమే పూర్తి చేశారు. ఇంకా 148 ఇళ్లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయి. ఇళ్ల నిర్మాణం పూర్తి కాకపోవడంతో దాదాపు 60 నుంచి 70 కుటుంబాలు ఉన్న ఇంటిని, గుడిసెలను కోల్పోయి రోడ్డున పడ్డాయి. పలువురు పేదలు పొలంగట్ల దగ్గర గుడిసెలు వేసుకున్నారు. మరి కొంతమంది ఇతర ప్రాంతాలకు వలస పోయారు. ఇళ్ల కోసం ఐదేళ్లుగా కళ్లు కాయలు కాసేలా ఎదురుచూస్తున్నారు, కానీ...ఇల్లు రాలేదు ఉన్న ఇల్లు పోయింది, గుడిసె పోయింది. లబ్ధిదారులకు కేటాయించినా కొన్ని ఇళ్లకు తాళం చెవులు ఇచ్చి హ్యాండ్ ఓవర్ చేయలేదు. చేసిన ఇండ్లకు కనీస సౌకర్యాలు కల్పించలేదు" అని తెలిపారు. నిరుపేదలకు నిలువ నీడను కల్పించడం ప్రభుత్వాల తక్షణ కర్తవ్యమని, కానీ తొమ్మిదిన్నర సంవత్సరాలు ఈ రాష్ట్రాన్ని ఏలిన గత పాలకులు ఈ కర్తవ్యాన్ని విస్మరించారని, ప్రజల అవసరాలను ఆశలను గత ప్రభుత్వం వారి రాజకీయ అవసరాలకు మాత్రమే వాడుకుందని విమర్శించారు. ఇందుకు నిలువెత్తు నిదర్శనం కేసీఆర్ సొంత గ్రామం చింతమడికే అని

"హామీలు ఇవ్వడమే కాదు ఇచ్చిన ప్రతి హామీని ఆచరణలో అమలు చేయడమే ఇందిరమ్మ రాజ్యమని, ముఖ్యంగా పేదవాడికి సొంత ఇల్లు ఒక కల... అది నెరవేరితే పేదవాడి ఇంట పండుగే అని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో పేదోళ్ళకు పూర్తి న్యాయం జరుగుతుంది. రాష్ట్రంలో ప్రతి వ్యక్తికి మేలు చేయాలని కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతం...లక్ష్యం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కానీ, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కానీ, కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు మాత్రమే రాష్ట్ర చరిత్రలో శిలాశాసనాలు అయ్యాయి.గత ప్రభుత్వంలో బీఆర్ఎస్ నేతలంతా ఫామ్ హౌజ్‌లు కట్టుకుని పేదలకు మాత్రం ఇంటి సౌకర్యాన్ని విస్మరిస్తే ఇప్పుడు మేం వారికి కూడా నివాస వసతిని కల్పిస్తున్నాం. ఇది ప్రజా ప్రభుత్వం.. పేదల మేలు కోరే ప్రభుత్వం.. అందుకే ఇందిరమ్మ రాజ్యం అని గర్వంగా చెప్పుకుంటున్నాం" అన్నారు. తక్షణమే చింతమడకలో పర్యటించి ఇండ్ల నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ ఇందిరమ్మ రాజ్యంలో ఏ పేదవాడు కూడా ఇబ్బంది పడకూడదని ఎలాంటి భేషజాలకు పోకుండా వీలైనంత త్వరగా అక్కడి ఇళ్ళ నిర్మాణాలను పూర్తి చేయాలని సూచించారు.

## ఆరోగ్యశ్రీ కార్డు కోసం కసరత్తు

-మొదటిపేజీ తరువాయి

నిబంధనలు ఎలా ఉండాలి? అనే అంశాలపై ఈ కమిటీ స్పష్టమైన మార్గదర్శకాలను తయారు చేస్తుందని అధికారులు చెప్తున్నారు. దీంతో పాటు కొత్త వ్యక్తులను గుర్తించేందుకు ఎలాంటి క్రైటేరియాను పొందుపరిచాలి? అనే అంశంపై కూడా స్పష్టత ఇవ్వనున్నారు. ఆరోగ్యశాఖ తయారు చేసే నివేదిక ప్రభుత్వానికి అందజేయనున్నారు. సీఎం అప్రూవల్ తర్వాత ప్రక్రియ మొదలవుతుందని ఓ ఉన్నతాధికారి వెల్లడించారు.ప్రభుత్వం హామీ ఇచ్చినట్టు రేషన్ కార్డును పరిగణనలోకి తీసుకోకుండా బీపీఎల్(బిలో పవర్టీ లైన్) కుటుంబాలను ఇన్‌కమ్ సర్టిఫికేట్ ద్వారా గుర్తిస్తూనే, ఫీల్డ్ లెవల్ కమిటీ ద్వారా ఎంక్వయిరీలు చేయించనున్నారు. ఆయా ఫ్యామిలీ ఆర్థిక పరిస్థితి ఏమిటీ? వంటి అంశాలపై కూడా సర్కార్ ఆరా తీయనున్నది. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 10 లక్షల పై చిలుకు ఆరోగ్యశ్రీ కార్డుల కోసం వెయిట్ చేస్తుండగా, మరో 11 లక్షల దరఖాస్తులు మెంబర్ అడిషన్(అదనపు సభ్యులు చేర్పులు) కోసం పెండింగ్‌లో ఉన్నట్టు ప్రభుత్వ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఇప్పటికే కార్డులు ఉన్నాళ్లకు అప్‌డేట్ చేస్తూనే, కొత్త కార్డులను పంపిణీ చేయనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 54,45,658 నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ కార్డులుండగా, 35,50,496 స్టేట్ ఫుడ్ సెక్యూరిటీ కార్డులు ఉన్నాయి. ఇప్పుడు 89.96 లక్షల కుటుంబాలకు మళ్లీ కొత్త కార్డులు ఇస్తూనే, ఇప్పటి వరకు అసలు పొందని వాళ్లకీ ఆరోగ్యశ్రీ కార్డులు అందజేయనున్నారు. ప్రభుత్వ అంచనా ప్రకారం దాదాపు 3 కోట్ల మందికి ఈ స్కీమ్ వర్తించేలా ప్లాన్ చేస్తున్నట్టు తెలిసింది. ప్రస్తుతం ఆరోగ్య శ్రీకి ప్రతి ఏటా దాదాపు రూ.1,100 కోట్లు ఖర్చు అవుతుండగా, కొత్త కార్డుల ద్వారా మరో నాలుగైదు వందల వరకు ఖర్చు పెరుగుతుందని ఆఫీసర్లు అంచనా వేస్తున్నారు.

## అర్హులందరికీ తెల్ల రేషన్ కార్డులు

-మొదటిపేజీ తరువాయి



ప్రజలకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రేషన్ కార్డుల జారీ ప్రక్రియను వేగవంతం చేసింది. అర్హులందరికీ తెల్ల రేషన్ కార్డులు మంజూరు చేస్తామని ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం.. ఆ దిశగా అడుగులు వేస్తోంది. తాజాగా ఇదే అంశంపై రాష్ట్ర కేబినెట్ సబ్ కమిటీ భేటీ అయ్యింది. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షత జరిగిన ఈ సమావేశంలో ఇతర మంత్రులు, సంబంధిత శాఖా అధికారులు హాజరయ్యారు. రేషన్ కార్డుల జారీపై కీలక కామెంట్స్ చేశారు మంత్రి ఉత్తమ్.

**అర్హులందరికీ తెల్ల రేషన్ కార్డులు..**

రాష్ట్రంలో అర్హులైన ప్రజలందరికీ తెల్ల రేషన్ కార్డు జారీ చేస్తామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో వార్షిక ఆదాయం లక్షన్నర, మాగాణి 3.50 ఎకరాలు, చెలక 7.5 ఎకరాలు ప్రామాణికంగా తెల్ల రేషన్ కార్డు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే పట్టణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రెండు లక్షలుగా నిర్ణయించారు. పట్టణ ప్రాంతాల్లో భూములను కాకుండా వార్షిక ఆదాయాన్ని ఆధారంగా రేషన్ కార్డు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. కాగా, రేషన్ కార్డుల పంపిణీలో లబ్దిదారుల ఎంపికకు విధి విధానాల రూపకల్పనలో రాజకీయాలకు అతీతంగా ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయనున్నట్లు మంత్రివర్గ ఉపసంఘం తెలిపింది. లోక్‌సభ, రాజ్యసభ, శాసనసభ, శాసనమండలి సభ్యుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని కేబినెట్ సబ్ కమిటీ నిర్ణయించింది. వాందరికీ సమాచారం చేరేలా లేఖలు రాయాలని అధికారులను ఆదేశించింది మంత్రివర్గ ఉపసంఘం. తెల్ల రేషన్ కార్డుల జారీ కోసం సక్సేనా కమిటీ సిఫారసుల పరిశీలించడం, దేశంలోని మిగిలిన రాష్ట్రాల్లో తెల్ల రేషన్ కార్డుల అర్హత ప్రమాణాలను పరిశీలించాలను అధికారులను మంత్రులు ఆదేశించారు. ఇతర రాష్ట్రాలలో తెల్ల రేషన్ కార్డు ఉండి తెలంగాణలోనూ వైట్ రేషన్ కార్డు ఉంటే తీసివేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కాగా, శనివారం నాడు కొత్త రేషన్ కార్డుల మంజూరీపై సచివాలయంలో జరిగిన మంత్రివర్గ ఉపసంఘం భేటీకి చైర్మన్‌గా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యవహరించారు. ఈ సమావేశానికి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర రాజనరసింహ హాజరయ్యారు.

## హైడల్ ప్రాజెక్టుల్లో గరిష్ట విద్యుత్ ఉత్పత్తికి చర్యలు

-మొదటిపేజీ తరువాయి

అధికారులు, సిబ్బంది గుర్తుంచుకోవాలన్నారు. సమాజానికి వెలుగులు ఇచ్చే శాఖలో పనిచేస్తున్నామని పూర్తిగా సేవా దృక్పథంతో కూడిన బాధ్యతల్లో ఉన్నామని సిబ్బంది గుర్తించాలన్నారు. ఎవరికైనా సమస్యలు ఉంటే వినేందుకు, వాటిని పరిష్కరించేందుకు 24 గంటల పాటు తాను అందుబాటులో ఉంటానని డిప్యూటీ సీఎం.. విద్యుత్ శాఖ మంత్రి అధికారులు, సిబ్బందికి భరోసా ఇచ్చారు. విద్యుత్ ఉత్పాదనలో ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు. నిర్దేశిత లక్ష్యాలను సాధించేందుకు అనుగుణంగా సమగ్ర ప్రణాళికను సిద్ధం చేసుకుని ముందుకు వెళ్లాలని ఆదేశించారు.

సకాలంలో తీసుకోవాల్సిన నిర్ణయాలు తీసుకోకపోవడం వల్ల గతంలో శ్రీశైలం, జూరాల వంటి హైడల్ విద్యుత్ ప్రాజెక్టుల్లో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో తద్వారా ఏర్పడిన నష్టాన్ని గుర్తు చేశారు. ఇక ఇప్పుడు నిర్ణయాలు తీసుకోవడంలో అలాంటి పరిస్థితి పునరావృతం కాకూడదన్నారు. ఇందుకుగాను వారానికి ఒకసారి విద్యుత్ కేంద్రాల పరిస్థితి, ఉత్పాదనకు సంబంధించిన నివేదికలు తనకు పంపాలని ఆదేశించారు. అధికారులకు ఎలాంటి సమస్యలు ఉన్న వెంటనే విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రాజెక్టులకు సంబంధించి సీఈలు నిర్లక్ష్యం వహించినట్లుగా ఉంటే రాతపూర్వకంగా వారి నుంచి వివరణ తీసుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## వర్గీకరణను నలుగురు సీఎంలు స్వాగతించారు

-మొదటిపేజీ తరువాయి



మందకృష్ణ మాదిగ కోరారు. ఈ రిజర్వేషన్ల వర్గీకరణపై ప్రధాని మోదీ నిర్దిష్టంగా హామీ ఇచ్చారని తెలిపారు. ఢిల్లీలో ఇవాళ ఉదయం మందకృష్ణ మాదిగ మీడియాతో మాట్లాడారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాకారంలో మోదీ, అమిత్ షా పాత్ర ఎంతో ఉందన్నారు. ఈ సందర్భంగా కేంద్రానికి, ప్రధాని మోదీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని పేర్కొన్నారు. వర్గీకరణ డిమాండ్ ఉన్న ప్రతి రాష్ట్రంలో ఆయా ప్రభుత్వాలు వెంటనే రిజర్వేషన్లను అమలు చేయాలని కోరారు. ఈ ఎస్సీ రిజర్వేషన్లు ఆయా రాష్ట్రాల్లో తక్షణమే అమలయ్యేలా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించాలని మోదీకి విజ్ఞప్తి చేసినట్లు మందకృష్ణ తెలిపారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ రాష్ట్ర ప్రభుత్వాలు చేసుకోవచ్చని భారత అత్యున్నత న్యాయస్థానం తీర్పు వెలువరించిన నేపథ్యంలో సుప్రీంకోర్టు ధర్మాసనంలోని ప్రతి జడ్జికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చి 70 ఏండ్లు దాటినా రిజర్వేషన్ల ఫలాలు చాలా కుటుంబాలకు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వర్గీకరణకు మద్దతుగా నిలిచిన ప్రతి నాయకుడికీ కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణను దక్షిణాదిలో నలుగురు సీఎంలు వెంటనే స్వాగతించారని, ఆయా రాష్ట్రాల్లో వెంటనే అమలు చేయాలని కోరుతున్నట్లు మందకృష్ణ మాదిగ పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు ఆమోదం తెలిపిన నేపథ్యంలో నిన్న ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీని మందకృష్ణ కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన సంగతి తెలిసిందే.

# సంపాదకీయం


## సెక్యులర్ ఒత్తిడి చేయగలరా?

మోడీకి, ఆయన ప్రభుత్వానికి, వారి పార్టీ అయిన బిజెపికి, మాతృ సంస్థ అయిన ఆర్ఎస్ఎస్‌కు హిందూ మతతత్వ ముద్ర ఉండడం తెలిసిందే. అందుకు భిన్నంగా చంద్రబాబు, నితీశ్‌ల పట్ల సెక్యులర్ వాదులనే పేరున్నది. అదెంత నిఖార్సయిన మాటన్నది తర్వాత చూద్దాము. కాని ఆ పేరైతే ఉన్నది. కనుక వారు మోడీపై సెక్యులర్ వత్తిడి చేయాలన్నది దేశంలో పలువురి ఆశాభావం. ఎందుకంటే, ఆ రెండు రాష్ట్రాలకు అవసరమయ్యే నిధులు, ప్రాజెక్టులు అభివృద్ధికి సంబంధించినవి. అక్కడికి పరిమితమైన విషయాలు. అందుకు భిన్నంగా సెక్యులరిజమన్నది మొత్తం దేశానికి సంబంధించినది. ఎందుకో వివరించనక్కర లేదు. అటువంటప్పుడు చంద్రబాబు, నితీశ్‌లు తమకు తమ రాష్ట్రాల పట్లనే గాక మొత్తం దేశం పట్ల కూడా బాధ్యత ఉందని భావించిన పక్షంలో, మోడీ ప్రభుత్వం పై సెక్యులర్ వత్తిడి తేవలసి ఉంటుంది. ఎన్‌డిఎలో భాగస్వాములుగా ఉన్న టిడిపి ప్రభుత్వాధినేత చంద్రబాబు నాయుడు, జనతాదళ్ (యునైటెడ్) ప్రభుత్వ నాయకుడు నితీశ్ కుమార్, తమ ఏలుబడిలోని ఆంధ్రప్రదేశ్, బీహార్‌లకు అవసరమైన వాటిని, ప్రధాని మోడీ ప్రభుత్వం నుంచి సాధించుకోవడం మంచిదే. తమ మద్దతు లేనిదే ఎన్‌డిఎ ప్రభుత్వం కొనసాగే అవకాశం దాదాపు లేనందున, మద్దతుకు బదులుగా కొన్ని అడిగి తీసుకోవడం సాధారణంగా జరిగేదే. ఆ ప్రకారం 202425 బడ్జెలో ఇరువురికి అదనపు నిధులు, కొన్ని ప్రాజెక్టులు లభించాయి.ఆ క్రమంలో మోడీ ప్రభుత్వం ఇతర దక్షిణాది రాష్ట్రాలను, ఎన్‌డిఎలో లేని రాష్ట్రాలను చిన్నచూపు చూసిందనే విమర్శలు వచ్చాయి. ఈ విషయమై ఇప్పటికే చాలా చర్చలు జరిగినందున దానిని పక్కన ఉంచుదాము. అయితే, ఈ రెండు పార్టీలు మోడీ ప్రభుత్వం, బిజెపి పార్టీ సెక్యులర్‌గా వ్యవహరించడం అవసరమనే ఒత్తిడి కూడా చేయగలరా, చేస్తున్నాయా అన్నది ఒక ముఖ్యమైన ప్రశ్నగా మారుతున్నది.

మోడీకి, ఆయన ప్రభుత్వానికి, వారి పార్టీ అయిన బిజెపికి, మాతృ సంస్థ అయిన ఆర్ఎస్ఎస్‌కు హిందూ మతతత్వ ముద్ర ఉండడం తెలిసిందే. అందుకు భిన్నంగా చంద్రబాబు, నితీశ్‌ల పట్ల సెక్యులర్ వాదులనే పేరున్నది. అదెంత నిఖార్సయిన మాటన్నది తర్వాత చూద్దాము. కాని ఆ పేరైతే ఉన్నది. కనుక వారు మోడీపై సెక్యులర్ ఒత్తిడి చేయాలన్నది దేశంలో పలువురి ఆశాభావం. ఎందుకంటే, ఆ రెండు రాష్ట్రాలకు అవసరమయ్యే నిధులు, ప్రాజెక్టులు అభివృద్ధికి సంబంధించినవి. అక్కడికి పరిమితమైన విషయాలు. అందుకు భిన్నంగా సెక్యులరిజమన్నది మొత్తం దేశానికి సంబంధించినది. ఎందుకో వివరించనక్కర లేదు. అటువంటప్పుడు చంద్రబాబు, నితీశ్‌లు తమకు తమ రాష్ట్రాలపట్లనే గాక మొత్తం దేశం పట్ల కూడా బాధ్యత ఉందని భావించిన పక్షంలో, మోడీ ప్రభుత్వంపై సెక్యులర్ ఒత్తిడి తేవలసి ఉంటుంది. ఈ విషయం ఇప్పుడు ప్రత్యేకంగా చర్చించడానికి కారణాలున్నాయి. మోడీ గత జూన్ ఆరంభంలో మూడవసారి అధికారానికి అయితే వచ్చారు గాని, మెజారిటీల పరిస్థితి ఏమిటో తెలిసిందే. సూటిగా మాట్లాడాలంటే, పరిపాలనా వైఫల్యాలతో పాటు మతతత్వ ధోరణులు కారణమయ్యాయన్నది అందరికీ అర్థమైన విషయం. అటువంటి స్థితిలో చేయవలసిందేమిటి? ఈ అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకుని పద్ధతులు మార్చుకోవాలి. ఆ విధంగా చేసినట్లయితే ప్రజలు తప్పక తిరిగి ఆదరిస్తారు. ఎక్కడైనా ప్రజలకు ఆ గుణం ఉంటుంది. కాని జూన్ నుంచి జరుగుతున్నదేమిటి? పరిపాలనను మదింపు చేయడానికి ఈ రెండు నెలలు చాలవు. మతతత్వ ధోరణులు మాత్రం ఎంత మాత్రం మారలేదు. ప్రతి రెండు రోజులకు ఒకసారి కేంద్ర స్థాయి నుంచో, దేశంలో ఏదో ఒక చోటి నుంచో ఈ పోకడలు గల వార్తలు వస్తూనే ఉన్నాయి. అవి అల్పసంఖ్యాక వర్గాలకు వ్యతిరేకమైన చర్య లు ఒక్కటే కాదు. దళితులు, ఇతర బడుగు బలహీన వర్గాలకు సంబంధించినవి కూడా. సాక్షాత్తూ బిజెపి ప్రభుత్వాల వైపు నుంచి జరిగేవి కొన్నయితే, ఆ పార్టీతో పాటు వివిధ సంఘ్ పరివార్ సంస్థల అనుయాయుల నుంచి జరిగేవి కొన్ని. వీరందరి అండ చూసుకుని పెత్తందారీ వర్గాల నుంచి చోటు చేసుకునేవి మరి కొన్ని. అధికారంలో ఉన్నందున పోలీసులు, ఇతర అధికార యంత్రాంగాల విధేయత కూడా వారికే. ఈ తరహా ఘటనల జాబితా అంతా మన దగ్గర లేదు గాని, అన్ని పత్రికలు చూడలేము గనుక అది సాధ్యం కూడా కాదు గాని, దృష్టికి వస్తున్నవైనా తక్కువ కాదు. అనగా, పాఠాలు నేర్వడం గాని పద్ధతులు మార్చుకోవడం గాని ఏమీ లేదన్న మాట. ఆర్ఎస్ఎస్ సర్‌సంఘ్ చాలక్ మోహన్ భాగవత్ విమర్శల తర్వాతనైనా మోడీ, బిజెపిల తీరు మారగలదని కొందరు ఆశించారు. గత ఎన్నికల ఫలితాలు వెలువడిన వారం రోజులకు ఆయన జూన్ 10వ తేదీన నాగపూర్‌లో బహిరంగ విమర్శలు చేయడం తెలిసిందే. ఆ వివరాలన్నీ ఇక్కడ చెప్పుకోకున్నా క్లుప్తంగా మాట్లాడుకోవాలంటే, అందు లో ప్రధానంగా మూడు అంశాలున్నాయి. ఒకటి, మనది వైవిధ్య సమాజం. అయినా అది భిన్నత్వంలో ఏకత్వం. దాన్ని ఆమోదించాలి. ఇతరుల మార్గాలను గౌరవించాలి. అదే ధర్మం. ఆ మాట కూర్మ పురాణంలోనూ ఉంది. కాని మనం దాన్ని విస్మరించాము. దేశంలో వేర్వేరు మతాలవారున్నారు. చరిత్ర క్రమంలో బయటి నుంచి కొందరు వచ్చారు. అదంతా ఎన్నడో జరిగింది. ఇప్పుడు అన్ని మతాలు సమానం. అన్నింటిని గౌరవించాలి. గతాన్ని వదలివేయాలి. అందరి పట్ల సద్భావన చూపాలి. విభేదాలు పూర్తిగా తొలగిపోవాలి. భవిష్యత్తు గురించి ఆలోచించాలి. ఈ దేశ సంతానమంతా మన సోదరులే. వారితో కలసిమెలసి ఉండాలి. రెండవది, కుల వ్యవస్థ ఎప్పుడో ఎందుకో వచ్చింది. కాని అది తప్పు. మూడవది, వస్తుపరమైన అభివృద్ధి ఉండవచ్చు. కాని విలువలు పోతున్నాయి. సంస్కృతి పోతున్నది. ప్రభుత్వాలు అది కూడా పట్టించుకోవాలి. నీతితోకూడిన సంపదలు అభివృద్ధి చెందాలి. ఈ మూడు మాటలు కూడా మోడీ ప్రభుత్వానికి, బిజెపికి ఎంత సూటిగా వర్తిస్తాయో వివరించి చెప్పనక్కర లేదు. భాగవత్ ప్రసంగం పట్ల బిజెపిలో ఏమైనా చర్చలు జరిగాయో లేదో తెలియదు గాని ఆ మేరకు వార్తలేవీ కన్పించలేదు. సర్ సంఘ్ చాలక్ బహిరంగంగా ఇంత మాట్లాడిన తర్వాత, బిజెపి అన్నది సంఘ్ పరివార్‌లో భాగం అయినందున ఆ పరివార్‌కు మాతృ సంస్థ అయిన ఆర్ఎస్ఎస్ చొరవ తీసుకుని బిజెపి అధ్యక్షుడిని, ప్రధాన మంత్రిని రప్పించి విషయాలు చర్చించిందో లేదో కూడా తెలియదు. ఒకవేళ ఇటువంటి వేమీ జరగనట్లయితే అది కూడా ఆశ్చర్యమే. అయితే ఇదే కాలంలో గమనించినవలసిందొకటి జరిగింది. బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డా ఒక సందర్భంలో మాట్లాడుతూ, తాము స్వతంత్రులమని, మద్దతు కోసం ఆర్ఎస్ఎస్‌పై ఆధారపడి లేమని అన్నారు. ఈ చర్చలోకి వెళ్లేందుకు ఇది సందర్భం కాదు.ఇక్కడ గుర్తించవలసిన ఒకే ఒక విషయమేమంటే, ఎన్నికలలో ఎదురు దెబ్బలు, భాగవత్ హెచ్చరికల తర్వాత సైతం మోడీ ప్రభుత్వపు తీరు, బిజెపి ధోరణి అణు మాత్రం అయినా మారలేదు. ఈ పరిస్థితిలో చంద్రబాబు, నితీశ్‌లకు సంబంధం ఉండాలన్నది ఇక్కడ చర్చించవలసిన అసలు విషయం. వీరిద్దరు మతతత్వ బిజెపితో కాకుండా సెక్యులర్ ఇండియా కూటమిలో కలవాలనే ప్రయత్నాలు ఆ కూటమి వైపు నుంచి జరగటం తెలిసిందే. కాని ఉభయులూ తమ రాష్ట్రాల ప్రయోజనాల కోసమని ఎన్‌డిఎలో చేరారు. నిజం చెప్పాలంటే ఇండియా కూటమికి ఎన్‌డిఎతో పోల్చగల సుస్థిరత లేదు కూడా. పైగా నితీశ్ ఎన్నికల ముందు నుంచే ఎన్‌డిఎలో ఉన్నారు. ఇండియాలో ఒకవేళ చేరినా బీహార్‌లోని ఇతర పార్టీలతో ఆయనకు సరిపడేది కాదు. మరొక వైపు తనకు బిజెపి మతతత్వం పట్ల ప్రత్యేకమైన వ్యతిరేకత చాలా కాలంగా లేదు. చంద్రబాబు విషయం కూడా అంతే. ఎన్‌డిఎలో చేరినందున తన రాష్ట్రంలో సమస్య లేదు. వీటన్నింటికి మించి ఇరువురికీ మోడీ ప్రభుత్వం ద్వారా సమకూరగల ప్రయోజనాలు అనేకం ఉంటాయి. ఈ కోణాల నుంచి వారి కూటమి సర్ది చెప్పుకోగలదే. కాని విషయం అది కాదు. స్వయంగా భాగవత్ పేర్కొన్న అంశాలను, దేశ ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకున్నప్పుడు, ఇప్పటికీ అదుపు లేకుండా కొనసాగుతున్న మతతత్వ ధోరణులను, చర్యలను నిర్మూలించడం వారి చేతిలో లేకపోయినా అదుపు అయేట్లు చేయడం సాధ్యమే. అందుకోసం వారు చేయవలసింది అటువంటివి తగదని మోడీపై గట్టి వత్తిడి తీసుకు రావడం.

# కులగణన లేకుండా ఉపకులాల రిజర్వేషన్‌లా!

ఆధిపత్య కులాలను చేర్చడం లేదా రిజర్వేషన్ ప్రయోజనాల నుండి అర్హులైన కులాలను మినహాయించడం వంటి వివరాలు కూడా ఖచ్చితమైన డేటా అందుబా టులో ఉన్నట్లయితే మాత్రమే నిర్ధారించబడతాయి. ఈ నేపథ్యంలోనే కులనిర్మూలన దృక్పథాన్ని సమర్థించే ప్రజాస్వామిక శక్తులన్నీ అఖిల భారత కుల గణనను గట్టిగా డిమాండ్ చేస్తున్నాయి. జనాభా వారీగా కుల డేటా ఆధారంగా రిజర్వేషన్ల విస్తరణకు కూడా ఇది ఉపయోగపడుతుంది. కులగణన జరిపినట్లయితే కుల గణన డేటాను ఏర్పాటు చేసినట్లయితే మనువాద బ్రాహ్మణ, ఫాసిస్ట్ శక్తులు భారత, రాష్ట్ర పగ్గాలను నియంత్రించడానికి భయపడుతున్నారు. అందువల్ల వారు అఖిల భారత కులగణనను సామాజిక సామరస్యాన్ని నాశనం చేస్తుందని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. అత్యంత అణగారిన కులసమూహాలు భరిస్తున్న చారిత్రక అన్యాయాలను తొలగించే సాధనంగా భారతదేశంలో కుల ఆధారిత రిజర్వేషన్ మొత్తం మార్గం (పథం) అనేక సామాజిక, –రాజకీయ, చట్టపరమైన సవాళ్లతో చుట్టుముట్టబడింది. నేడు మన ముందున్నటువంటి కీలకమైన ముఖ్య అంశం ఏమిటంటే మనుస్మృతిచే ఉపమానవులుగా భావించబడిన 'అంటరాని' షెడ్యూల్డ్ కులం (ఎస్‌సి) లేదా 'దళితులు'లోని ఉప–కుల సమూహాల మధ్య రిజర్వేషన్ ప్రయోజనాల అసమాన పంపిణీ గురించి నేడు చర్చ జరుగుతున్నది. దీనికి సంబంధించి, కొన్ని రాష్ట్ర శాసన సభలు ఉపకులాల ఆధారంగా రిజర్వేషన్ కోసం చట్టాలను రూపొందించినప్పటికీ, 2009 నుండి ఉపకుల రిజర్వేషన్ల అమలులో మాత్రం దీనికి సంబంధించి తమిళనాడు రాష్ట్రంలో మాత్రమే అత్యంత విజయవంతమైనది. మరోవైపు, కర్ణాటకలో ఉపకులాల రిజర్వేషన్‌పై 2012లో సదాశివ కమిషన్ తన నివేదికను సమర్పించింది.కానీ కర్ణాటకలోని వరుసగా వచ్చిన ప్రభుత్వాలు అది సిఫార్సు చేసిన షెడ్యూల్డ్ కులాల అంతర్గత కోటాను అమలు చేయలేకపోయాయి. అయితే అఖిల భారతస్థాయిలో ఉపకుల సమూహాల మధ్య రిజర్వేషన్ల అసమాన పంపిణీతో సహా కులాంతర అసమానతలు, అసమానతలకు సంబంధించి సమగ్రమైన, ఖచ్చితమైన డేటా ఇప్పటికీ లేదు. అటువంటి డేటా గనుక ఉన్నట్లయితే షెడ్యూల్డ్ కులములు/ షెడ్యూల్డ్ తెగలులోని అత్యంత వెనుకబడిన, అట్టడుగు వర్గాలను గుర్తించడంలో, వారి సమర్థవంతమైన అభ్యున్నతికి సంబంధించిన విధానాలను రూపొందించడంలో కూడా సహాయపడుతుంది. ఆధిపత్య కులాలను చేర్చడం లేదా రిజర్వేషన్ ప్రయోజనాల నుండి అర్హులైన కులాలను మినహాయించడం వంటి వివరాలు కూడా ఖచ్చితమైన డేటా అందుబాటులో ఉన్నట్లయితే మాత్రమే నిర్ధారించబడతాయి. ఈనేపథ్యంలోనే కులనిర్మూలన దృక్పథాన్ని సమర్థించే ప్రజాస్వామిక శక్తులన్నీ అఖిల భారత కుల గణనను గట్టిగా డిమాండ్ చేస్తున్నాయి. జనాభావారీగా కుల డేటా ఆధారంగా రిజర్వేషన్ల విస్తరణకు కూడా ఇది ఉపయోగపడుతుంది.




కులగణన జరిపినట్లయితే కుల గణన డేటాను ఏర్పాటు చేసినట్లయితే మనువాద బ్రాహ్మణ, ఫాసిస్ట్ శక్తులు భారత, రాష్ట్ర పగ్గాలను నియంత్రించడానికి భయపడుతున్నారు. అందువల్ల వారు అఖిల భారత కుల గణనను సామాజిక సామరస్యాన్ని నాశనం చేస్తుందని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. మరోవైపు కుల నిర్మూలన దిశలో మొదటి అడుగువేయాలనే దానికి కుల గణన అనివార్యమైన చర్య. కులం నిర్దిష్ట వాస్తవికతను గుర్తించడానికి కులగణన ప్రధానంగా ఎంతో ఉపయోగపడుతుంది. ఈ నేపథ్యంలోనే ఎస్‌సి, ఎస్‌టిలకు ఉపకుల రిజర్వేషన్లపై ఏడుగురు సభ్యులతో కూడిన సుప్రీం కోర్టు ధర్మాసనం ఆగస్టు 2వ తేదీ ఇచ్చిన తీర్పు ప్రాధాన్యత సంతరించుకుంది. కులాంతర అసమానతలను నిర్ణయించడానికి మొదటి అడుగు అయిన అనివార్యమైన, విశ్వసనీయమైన కులగణన ఆవశ్యకత గురించి ఈ తీర్పు అసలు ప్రస్తావించలేదు. తమ పరిశీలనలో 'ఉప–కులం' తీర్పులో భాగమైన న్యాయమూర్తులు కూడా కట్టుబడి ఉండకపోయినా, షెడ్యూల్డ్ కులాల వర్గానికి కూడా 'క్రీమీలేయర్' అజెండాను విస్తరించాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారని వెల్లడించారు.తీర్పులో భాగమైన జస్టిస్ బిఆర్ గవాయ్ ప్రత్యేకించి రిజర్వేషన్ ప్రయోజనాల నుండి వారిని పూర్తిగా మినహాయించడానికి 'ఎస్‌సిలు, ఎస్‌టిలలో క్రీమీలేయర్‌ని గుర్తించడానికి రాష్ట్ర ప్రభుత్వాలు ఒక విధానాన్ని ఏర్పాటు చేయాలని అన్నారు. ఆర్థికస్థితి మార్పు అనేది అంటరానితనం, కుల అణచివేతను మార్చదు అనే అవగాహనను ఇది ఘోరంగా ఉల్లంఘించడమే అవుతుంది. ఒకవైపు క్రీమీలేయర్, ఆర్థికంగా బలహీన వర్గాల (ఇడబ్ల్యుఎస్) రిజర్వేషన్‌లు రెండింటినీ సమర్థిస్తూ అదే సమయం లో షెడ్యూల్డ్ కులం/ షెడ్యూల్డ్ తెగలులో ఉపకులాల రిజర్వేషన్‌పై సుప్రీంకోర్టు తీర్పుతో పాటు నిలబడిన హిందుత్వ ఫాసిస్ట్ శక్తుల మొత్తం వర్ణపటం కూడా ఇదే దృక్పథాన్ని పంచుకుంటుంది. సిపిఐ(ఎం)వంటి స్వయం ప్రతిపత్తి కలిగిన కమ్యూనిస్టులు కులానికి సంబంధించిన యాంత్రిక విధానం కూడా ఉపకుల రిజర్వేషన్‌పై సుప్రీం కోర్టు తీర్పుకు తక్షణమే మద్దతు ఇవ్వడం ద్వారా స్పష్టమవుతుంది. కాబట్టి ఒకవైపు సుప్రీం కోర్టు ఉపకుల తీర్పును సమర్థిస్తూ, మరొక వైపు వ్యతిరేకిస్తున్న బ్రాహ్మణీయ శక్తులు, వారి మిత్రపక్షాల ద్వంద్వ ఆటను అన్ని కుల వ్యతిరేక ప్రజాతంత్ర శక్తులు చూడాల్సిన సమయం ఆసన్నమైంది. కులగణన ద్వారా కులానికి సంబంధించిన నిర్దిష్టమైన, సాక్ష్యం– ఆధారిత డేటాను సేకరించడం, బహిరంగంగా విడుదల చేయడంపై వారికి అయిష్టత. ఈ చర్య ద్వారా బ్రాహ్మణ పాలక వర్గాల ఉద్దేశం ఎస్‌సి/ ఎస్‌టి రిజర్వేషన్‌లను పలుచన చేయడం, అయోమయాన్ని నాటడం, అంటరాని, అణగారిన కులాల మధ్య అనైక్యతను బలోపేతం చేయడం దీన్ని ముఖ్య ఉద్దేశం. ఇది అత్యంత అణగారిన వర్గాలను మోసం చేయడం కోసమే ఉద్దేశించినది.

# మీ ప్రయాణమే మాకు ఆదర్శం!

"కుస్తీ నాపై గెలిచింది. నేను ఓడిపోయాను. నన్ను క్షమించండి. మీ కల, నా ధైర్యం విచ్ఛిన్నమయ్యాయి. ఇక నాకు పోరాడే బలం లేదు. మీ అందరికీ ఎప్పటికీ రుణపడి ఉంటా." అంటూ నిన్న ఉదయాన్నే వినేశ్ ఫొగాట్ సోషల్ మీడియా ఎక్స్ అకౌంట్ నుంచి వచ్చిన ఈ సందేశం చూసి బరువెక్కిన హృదయంతో బాధ పడుతున్న యావత్ భారతం మరింత భావోద్వేగ సాగరంలో మునిగిపోయింది."వినేశ్... మిమ్మల్ని చూసి ఈ దేశం గర్విస్తుంది. మీరంటే మాకు ఎనలేని గౌరవం. ఏమైనా జరగనీ.. మీకు మేము తోడుంటాం. మీ స్ఫూర్తితో మా జీవిత పోరాటంలో గెలుపోటములకు అతీతంగా ముందడుగే వేస్తాం. మాకు మీ ఫలితాల పతకాల కంటే మీ ప్రయాణపు ప్రకాశం ఆదర్శం."

రేపటి నుంచి మీ జీవిత కథ కూడా గెలుపోటములకు అతీతంగా కొన్ని లక్షల మంది "జీవిత ఆటకు, వేటకు"బ్రతుకు బాటై ప్రేరణ ఇస్తుంది. పోరాటానికి మీరు పాట అయ్యారు. భవిష్యత్ భారతానికి పాఠమయ్యారు. మన దేశ రాష్ట్రపతి, ప్రధానమంత్రి, ప్రతిపక్ష నేతలతో మొదలు విభిన్న రంగాల్లోని ప్రముఖులు, సగటు భారతీయులు సహా అందరూ... ఒక్క మాటలో చెప్పాలంటే మన దేశం మొత్తం మీ క్రీడా ప్రతిభా పోరాట స్ఫూర్తిని కీర్తిస్తుంది. మీరు మాకు కోహి నూర్ వజ్రం. విధి మీపై ఇన్ని కత్తులు దూస్తేనేమి? కాలం మరీ ఇంత కఠినంగా మీపై ఇలా వ్య వహరించడమెంటి? రెండు దశాబ్దాల మీ పట్టుదల ప్రకాశం ముందు ఒలింపిక్ పతక ప్రభావం మాకు చాలా చిన్నది. ఈ దేశంలో రెజ్లింగ్ క్రీడలో న్యాయం కోసం నడిరోడ్డుపై, ఈ దేశాన్ని గెలిపించడం కోసం విశ్వ క్రీడా సమరంలో మైదానంపై రెండింటిలో మీ పోరాటం చూసాం. మంగళ వారమే మీ ఆటకు సెల్యూట్ చేసి మా హృదయ సామ్రాజ్యాలలో మిమ్మల్ని రాజును చేశాం. మా అందరికీ సూపర్ హీరో మీరు. వంద గ్రాముల అనర్హత గురించి మాకెందుకు. ఒలింపిక్స్ రూల్స్ ఏమి చెబితే మాకెందుకు? తొలి మ్యాచ్‌లోనే విశ్వ విజేతపై మీరు గెలిచాక పతకాలు, కొన్ని కుతంత్రాల పథకాల గోలలు మాకెందుకు? "మీ కన్నీటి మంటల సెగలకు ఓటమి భయపడి ఏనాడో పారిపోయింది. మిమ్మల్ని ఓడించలేకే ఆటలో ఆడనీయకుండా వంద గ్రాముల అనర్హత పేరు చెబుతుంది..!"

విభిన్న భాషలు, విభిన్న సిద్ధాంతాలు, విభిన్న రాజకీయ పార్టీలు, విభిన్న మతాలు, విభిన్న సంస్కృతుల సమ్మేళనంతో 145 కోట్ల జనాభా కలిగిన అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో కొన్ని దశాబ్దాలుగా ఒలింపిక్స్ పోటీల్లో కనీసం డబుల్ డిజిట్ పతకాలు సాధించడానికి ఎంతో శ్రమిస్తున్నాం. ఇలాంటి మనదేశం తరఫున ఒక (అ)సాధారణ అమ్మాయి సాధారణంగా పురుష లు ఆడే ఆట రెజ్లింగ్ తరఫున దేశంలోని ఎన్నో అంతర్గత సమస్యలైన అసమానతలు, వివక్షలు, అన్యాయాలపై అలుపెరగని కుస్తీ పోరాటం చేస్తూ ఎన్నో విమర్శలు, ఎన్నో అవాంతరాలు అధిగమిస్తూ, ఎన్నో అనూహ్య రాజకీయ నాటకీయ పరిణామాలకు ప్రతిఘటిస్తూ, ఎన్నో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధిస్తూ జాతీయ జెండాను రెపరెపలాడిస్తూ, మూడు సార్లు ఒలింపిక్స్ పోటీల్లో పాల్గొనడం అంటేనే ఓ అసాధారణ అద్భుత విజయం. టోక్యో ఒలింపిక్స్‌లో క్వార్టర్స్‌లో ఓడిన, 2016 ఒలింపిక్స్‌లో క్వార్టర్ ఫైనల్స్‌లో తీవ్రగాయాలతో నిలబడలేని స్థితిలో దేశానికి తిరిగొచ్చిన దృశ్యాలు ఎన్నో మాకింకా గుర్తే వున్నాయి. ఈ ఒలిం పిక్స్‌లో మన దేశాన్ని గెలిపించడం కోసం సాధారణంగా 57 కేజీలు ఉండే మీరు 50 కేజీల విభాగంలో పోటీ కోసం ఎంత కష్టపడ్డారో మంగళవారం మీ ఆట చూస్తే అందరికీ అర్థమవుతుంది. ఎలాంటి అంచనాలు లేకుండానే ఈ ఒలింపిక్స్‌లో అడుగేసి తొలి మ్యాచ్‌లోనే ఓటమే ఎరుగని ఒక ఒలింపిక్ చాంపియన్‌పై గెలవడమంటే ఎంత శారీరక, మానసిక ధృడత్వం, సంసిద్ధత, మన దేశం పట్ల ఎంత అంకితభావం ఉండాలి? మీ శ్రమ ఎప్పటికీ వృథా కాదు. కాలం చేసే మాయాజాలంలో ఏమైనా జరగొచ్చు. మీకు కచ్చితంగా న్యాయం జరుగుతుందని మేం విశ్వసిస్తున్నాం.

**ఏమైనా జరగనీ..మీకు తోడుంటాం!**

"వినేశ్.. నీవు ఛాంపియన్లకే ఛాంపియన్‌వి. దేశానికి గర్వకారణం నువ్వు. ప్రతి భారతీయుడికీ స్ఫూర్తి నీవు. ఈరోజు తగిలిన ఎదురుదెబ్బ బాధ కలిగించేదే. దీనివల్ల కలిగిన నిరాశను మాటల్లో చెప్పలేకపోతున్నా. అదే సమయంలో అడ్డంకులను అధిగమించే నీ సత్తా నాకు తెలుసు. సవాళ్లను స్వీకరించడమే నీ నైజం. బలంగా తిరిగి పుంజుకో. మేమం దరం నీకు అండగా వున్నాం." ఇది ఒక్క ప్రధాని మాటే కాదు. ప్రతి భారతీయుడి హృదయ స్పందన. నిరాశ, నిస్పృహలను అనంత విశ్వం లోకి విసిరేయగల మీ శక్తి, సామర్థ్యాల సాక్షిగా ఇప్పుడు ఈ దేశం చెబుతుంది. "వినేశ్... మిమ్మల్ని చూసి ఈ దేశం గర్విస్తుంది. మీరంటే మాకు ఎనలేని గౌరవం. ఏమైనా జరగనీ.. మీకు మేము తోడుంటాం. మీ స్ఫూర్తితో మా జీవిత పోరాటంలో గెలుపోటములకు అతీతంగా ముందడుగే వేస్తాం. మాకు మీ ఫలితాల పతకాల కంటే మీ ప్రయాణపు ప్రకాశం ఆదర్శం."

## బిసిల చాంపియన్ శివశంకర్

తామే వెనకబడిన తరగతుల వారికి నాయకులమని, తోటి వారి అభ్యున్నతే తమ ఏకైక లక్ష్యమని చాలా మంది వకాలతా పుచ్చుకుని, ఎన్నికల్లో, లేదా పదవులు పొందడంలో బిసి కార్డులను ఉపయోగించుకుని, తీరా పదవులు పొందాక, లక్ష్యాన్ని నిర్లక్ష్యం చేయడం సర్వసాధారణం. కానీ అలాకాక తాము పొందిన పదవుల ద్వారా బిసిల అభివృద్ధికి పాటుపడిన వారు బహు అరుదుగా కనిపిస్తారు. అలా బీసీల అభివృద్ధికి తోడ్పడిన వాళ్లలో పుంజాల శివ శంకర్ గారు మొదటి వరుసలో ఉంటారు.కింది స్థాయి నుంచి ఎదిగి నాయకులూ అయ్యే వారు చాల మంది ఉంటారు, కాని ఒక బలహీన వర్గాల కుటుంబంలో అది కూడా ఒక పేద కుటుంబంలో పుట్టి దేశ రాజకీయలను ఒక దశాబ్దం పాటు శాసించే స్థాయికి ఎదగటం, అది కూడా ఇందిరా గాంధీ లాంటి శక్తిశాలికి కుడి భుజంలాగా ఉండటం, ఇందిర, రాజీవ్ అధికార నివాసాలకు పక్కనే ఎప్పటికీ ఇల్లు ఉండటం ఒక్క శివశంకర్ కే సాధ్యమైంది. బలహీన వర్గాల నాయకుడిగా పేరున్న శివశంకర్ తెలంగాణ మూన్నూరు కాపు కులానికి చెందిన నాయకుడు. 1929, ఆగస్టు 10న హైదరాబాద్ సమీపంలో ని మామిడి పల్లిలో ఆయన జన్మించారు. శివశంకర్ మెట్రిక్యులేషన్ వరకు హైదరాబాద్ లో చదివి ఆ తర్వాత చదువుకు ఇంట్లో ఇబ్బందులు ఏర్పడడముతో తన అన్నతో కలిసి పంజాబ్ కు వెళ్లి, కూలి పనులు చేస్తూ కొన్ని సందర్భాలలో తిండిలేక మజ్జిగ తాగుతూ, పల్లీలు తింటూ చదువుకుంటూ అమృత్ సర్ హిందూ కాలేజీ నుండి బీ.ఏ.పూర్తి చేశారు. తర్వాత ఉస్మానియా యూనివర్శిటీ నుంచి ఎల్ ఎల్ బి పూర్తి చేశారు. న్యాయ శాస్త్రాల్లో, ఇంగ్లీష్ భాషలో మంచి పట్టుగల శివశంకర్ హైదరాబాద్ లో న్యాయవాదిగా ప్రాక్టీసును ప్రారంభించి పేదల బడుగు బలహీన వర్గాల కేసులను ఉచితంగా కోర్టులలో వాదించేవారు. మంచి సమర్థుడైన న్యాయవాదిగా పేరు తెచ్చుకొని సిటీ సివిల్ కోర్ట్ బార్ అసోసియేషన్ కార్యదర్శిగా, 1956లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడిగా పని చేశారు. 1972లో ఆంధ్రప్రదేశ్ లో వెనుకబడిన తరగతులకు 25 శాతం రిజర్వేషన్లు కల్పించారు. ఆ తర్వాత అనంతరామన్ కమిషన్ ప్రభుత్వానికి సూచనలు చేస్తూ బీసీ కులాలకు 30% రిజర్వేషన్లు ప్రతిపాదించింది. దీనిపై ఏపీ హైకోర్టులో 110 రిట్ పిటిషన్లు దాఖలయ్యాయి, అప్పుడు బీసీలకు 30% రిజర్వేషన్లు చెల్లవని హైకోర్టు తీర్పునివ్వగా... నాటి జేఏసి తరఫున శివశంకర్ సొంత ఖర్చుతో 18 నెలలు ఢిల్లీలో ఉండి సుప్రీం కోర్టులో బీసీ రిజర్వేషన్లను గెలిపించుకొని తిరిగి వచ్చారు. 1974 నాటికి చిన్న వయసులోనే ఆంధ్రప్రదేశ్ హై కోర్ట్ జడ్జిస్థాయికి ఎదిగారు. ఆంధ్రప్రదేశ్ లోని న్యాయ వ్యవస్థలో ఒకే కులానికి చెందినవారు ఆధిపత్యం వహిస్తూ సీనియారిటి ప్యానల్ లో మిగతా వారిని పరిగణన లోకి తీసుకోక పోవడం గమనించి తను ప్రభుత్వ న్యాయమూర్తి పరిధిలో పేదల బడుగు బలహీన వర్గాల తరఫున పోరాటం చేయలేక పోతున్నానని ఏకంగా ఉద్యోగానికి రాజీనామా చేశారు. చదువు కోవడమంటే ప్రభుత్వ ఉద్యోగం సాధించడము సమాజాన్ని పట్టించు కోకుండా వ్యక్తిగత ఎదుగుదలే ముఖ్యంగా భావించే నేటి తరానికి సమాజం కోసం హై కోర్ట్ జడ్జి స్థాయి ఉద్యోగాన్ని వదులుకోవడము ఆయన చిత్తశుద్ధికి, త్యాగ నిరతికి నిదర్శనం.హై కోర్టు జడ్జిగా రాజీనామా చేసి హైకోర్టు, సుప్రీం కోర్టులల్లో న్యాయ వాదిగా ప్రాక్టీసు చేస్తూ అన్ని వర్గాలకి సామాజిక న్యాయం విషయములో అధ్యయనం చేస్తుండే వారు.ఆయన మొదటి సారి గా 1977 లో ఇందిరాగాంధీని కలుసుకున్నా తమ అపార న్యాయ విజ్ఞానంతో ఆమె మనసు చూరగొనడమే కాకుండా అతితక్కువ కాలంలో ఆమెకు అత్యంత సన్నిహితుడయ్యారు. 1974–75లో ఆంధ్రప్రదేశ్ హైకోర్ట్ న్యాయమూర్తిగా ఉన్నారు.

## ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

**లిసమస్యాత్మక ప్రాంతాల్లో భద్రత అప్రమత్తం చేయాలని ఆదేశం.**

**లికమిషనర్ సుధీర్ బాబు ఐపీఎస్**



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 10 శాసనసభ న్యూస్:** రాచకొండ కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా వివిధ పోలీసు స్టేషన్లలో అధికారులు వారి సిబ్బంది పనితీరు, సామాన్య ప్రజలకు అందిస్తున్న సేవలను సమీక్షించడానికి కమిషనర్ సుధీర్ బాబు ఐపిఎస్ శనివారం ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. స్టేషన్ లోని రికార్డులను పరిశీలించడంతో పాటు రిసెప్షన్, పెట్రోలింగ్ స్టాఫ్ వంటి పలు విభాగాల పనితీరు, సీసీటీవీల నిర్వహణ వంటి అంశాలను సమీక్షించారు. సమస్యాత్మక ప్రాంతాలలో సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. మహిళా భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసిపి కెపివి రాజు శ్రీ సత్యనారాయణ, ఎస్సైలు, స్టేషన్ సిబ్బంది, మహిళా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు వైష్ణవిగార్డెన్స్ లో మాదిగ, మాదిగ ఉపకులాల ప్రజా ప్రతినిధుల సమావేశం

ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు కొంద్రు ప్రవీణ్



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 10 శాసనసభ న్యూస్:** నేడు అనగా ఆదివారం రోజు వైష్ణవి గార్డెన్ లో ఉదయం 10 గంటలకు మాదిగ, మాదిగ ఉపకులాల ప్రజాప్రతినిధుల సమావేశము నిర్వహించడం జరుగుతుంది. మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాలు మాదిగ, మాదిగ ఉపకులాల గురించి ఎనలేని పోరాటం చేసి విజయం సాధించి 13 తారీఖున మొట్టమొదటిసారిగా హైదరాబాద్ గడ్డపైన అడుగుపెడుతున్న సందర్భంగా ఎమ్మార్పీఎస్, ఎమ్మార్పీఎస్ ఉపకులాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు స్వాగతం పలుకుటకు నిర్ణయము తీసుకున్నాము . కావున ఈ సందర్భంగా వైష్ణవిగార్డెన్ లో పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుంది .కాబట్టి మీరందరూ ఉదయం 10 గంటలకు వైష్ణవి గార్డెన్ కి విచ్చేసి విజయవంతం చేయగలరని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు కొంద్రు ప్రవీణ్ కోరారు.

## ఉపాధి హామీ పనిని నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తున్న మోడీ ప్రభుత్వం

జిల్లా ప్రధానకార్యదర్శి బులుగూరి నరసింహ్మా




**చింతపల్లి,ఆగస్టు 10 శాసనసభ న్యూస్:** తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం దేవరకొండ నియోజకవర్గం రైతు భవన్ నిర్మాణ సమావేశంలో పాల్గొన్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొలుగూరి నరసింహ్మా కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి కేంద్రం ప్రవేశపెట్టి బడ్జెట్లో ఉపాధిహామీ పనికి 70 వేలకోట్లు మాత్రమే కేటాయించిందని జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకానికి 2.70.000 కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులు పని దినాలు పెంచి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 700 రూపాయలు రోజువారి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. మున్సిపాలిటీలలో కూడా ఉపాధి హామీపనిని ప్రవేశపెట్టాలని జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమల చేయాలని కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని వృద్ధాప్య పెన్షన్, వితంతు పెన్షన్, వికలాంగుల పెన్షన్ ఒంటరి మహిళల పెన్షన్ ఇవ్వాలని, ఇంటి స్థలాలు లేని వారికి ఇంటి స్థలాలుఇచ్చి ఇంటినిర్మాణం కొరకు ఆరులక్షల ఇవ్వాలని ఇంటి స్థలం ఉన్నవారికి గృహలక్ష్మి పథకం ఇల్లుఇచ్చి ఆరులక్షల ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈమహాసభలో దేవరకొండ సిపిఐ మండల కార్యదర్శి దీప సుదర్శన్ రెడ్డి, చందంపేట మండల కార్యదర్శి ఉప్పు నూతల వెంకటయ్య జిల్లా ఉపాధ్యక్షులు వెంగళయ్య, సహాయ కార్యదర్శి వేముల బుచ్చయ్య, మండల కార్యదర్శి కిన్నెర భారీములు, ఎలిమినేటి హుస్సేన్, కూన వెంకటయ్య, శంకర్ నాయక్, కల్వకూర రమేష్, అధ్యక్షులు జి పుల్లయ్య,లాలయ్య, వింజమూరు నరసింహ్మా, కె. కృష్ణయ్య, చింతపల్లి వ్యవసాయ కార్మిక సంఘం మండల కోశాధికారి సంబారి శంకర్, వ్యవసాయ కార్మిక సంఘం చింతపల్లి మండల అధ్యక్షుడు వింజమూరు నరసింహ్మా, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ ఆధ్వర్యంలో చింతపల్లి వసతి గృహాల్లో సర్వే



**చింతపల్లి, ఆగస్టు 10 శాసనసభ న్యూస్:** సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్ కాస్మోటిక్ ధరలు పెంచి, పాత మెనూను అమలు చేయాలి ఎస్ఎఫ్ఐ డిమాండ్.భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో చింతపల్లి హాస్టళ్లలో శనివారం సర్వేను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు రామావత్ లక్ష్మణ్, బుడిగ వెంకటేష్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి సంక్షేమ హాస్టళ్లలో నాసిరకం బియ్యం విద్యార్థులకు అందిస్తూ సన్నబియ్యం పెడుతున్నామని, గొప్పలు చెబుతున్నటువంటి ప్రభుత్వాలు ఒకసారి హాస్టల్ లోకి వచ్చి భోజనంచేస్తే విద్యార్థులు పడుతున్నటువంటి కష్టాలు తెలుస్తాయని అన్నారు. అధేవిదంగా నల్గొండ జిల్లాలో పాఠశాలు ప్రారంభమై మూడు నెలలు కావస్తున్నా ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ హాస్టల్లో ఉండే పేద మధ్యతరగతి విద్యార్థులకు ఇప్పటివరకు ఎటువంటి బట్టలు,దుప్పట్లు గాని సంక్షేమ హాస్టళ్లకు రాలేదని. దీనివలన విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురి అవుతూ చదువుల మధ్యలో ఆపే పరిస్థితి ఉందని అన్నారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా సంక్షేమ హాస్టల్లో గురుకులాలు, కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలు విద్యార్థులకు పెట్టే భోజనానికి సంబంధించిన బియ్యం, నాసిరకం బియ్యం వస్తున్నాయని తక్షణమే నల్గొండ జిల్లా కలెక్టర్ సివిల్ సప్లై తో సంప్రదించి విద్యార్థులు తినే భోజనం కనుక హాస్టళ్లకు నాణ్యమైన బియ్యం అందించే అన్ని వసతిగృహాలు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థులకు రుచికరమైన నాణ్యమైన భోజనం అందించే విధంగా జిల్లా స్థాయి అధికారులను పర్యవేక్షించాలని తమరి ద్వారా కోరడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని త్రాగునీరు మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేయడం జరిగింది.మార్పు రావాలి అన్నప్పుడు విద్యార్థుల స్కాలర్షిపులు ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల చేయకపోతే గత ప్రభుత్వానికి పట్టినగతే పడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ఈ కార్యక్రమంలో నేర్లపల్లి జై చరణ్, జల్లెల ఇద్దిరాములు,పొట్ల రాకేష్,గోలి శివ,బొంగరల శివయ్య, మాతంగి రాజు, లింగస్వామి,ఆంజనేయులు,తదితరులు పాల్గొన్నారు.

## జూలూరి సుశీల మృతి బాధాకరం

**బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి**



**చింతపల్లి, ఆగస్టు 10 శాసనసభ న్యూస్:** చింతపల్లి మండలం తీదేడు గ్రామానికి చెందిన జూలూరి శ్రీధర్ మాతృమూర్తి జూలూరి సుశీల మృతి బాధాకరమని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి అన్నారు.శనివారం ఆమె మృతదేహానికి పూలమాల వేసి నివాళులుఅర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు సోనగంటి గోవర్ధనాచారి,సోసైటి డైరెక్టర్ తిరుమణి పాపయ్య,బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉలుపాల పురుషోత్తం రెడ్డి,సిమర్ల శ్రీను యాదవ్,మద్రు శ్రీనివాస రావు,మద్రు సురెందర్ రావు,మద్రు జనార్ధన్ రావు, రంగారావు,సందె నీరంజన్,గంటెల ఆంజనేయులు,సిమర్ల శంకర్,వీరమల్ల జగదీష్,ఉడుత శంకర్,వలమోని వెంకటయ్య,శివర్ల రాములు,శివర్ల పర్వతాలు,దాసరి మల్లయ్య,పంగ సత్తయ్య,మెండె రాములు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

# భారత్ మార్కెట్లోకి ఐటెల్ ఏ50!




న్యూఢిల్లీ : ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ ఐటెల్ తన ఐటెల్ ఏ50 ఫోన్ ను త్వరలో భారత్ మార్కెట్లో లాంచ్ చేయనున్నది. అధికారికంగా లాంచింగ్ తేదీ ప్రకటించకున్నా, ఫోన్ ధర, స్పెషిఫికేషన్స్ మీడియాలో లీక్ అయ్యాయి.బడ్జెట్ ధరలోనే ఐటెల్ ఏ50 ఫోన్ అందుబాటులో ఉంటుందని తెలుస్తోంది. గ్లోబల్ మార్కెట్లలో యూనిసోక్ టీ603 ఎస్వోసీ ప్రాసెసర్ తో విడుదల చేశారు. 8-మెగా పిక్సెల్ రేర్ కెమెరా, 5000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తోంది. వచ్చే వారం భారత్ మార్కెట్లోకి రానున్న ఐటెల్ ఏ50 ఫోన్ ధర రూ.7,000 లోపు ఉంటుందని భావిస్తున్నారు. గత జనవరిలో భారత్ మార్కెట్లో ఆవిష్కరించిన ఐటెల్ ఏ70 ఫోన్ 4జీబీ ర్యామ్ విత్ 64 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.6,299, 4 జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.6,799, 4జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.7,299 పలుకుతుంది. ఐటెల్ ఏ50 ఫోన్ పలు కలర్ ఆప్షన్లు, మెమోరీ ఆప్షన్లలో లభిస్తుందని భావిస్తున్నారు. 6.56 అంగుళాల హెచ్‌డీ‌ం డిస్ ప్లే కలిగి ఉంటుంది. అంతే కాదు కొనుగోలు చేసిన 100 రోజుల్లో వన్ టైం ఫ్రీ స్క్రీన్ రీప్లేస్ మెంట్ ఆఫర్ కూడా అందిస్తుంది. సియాన్ బ్లూ, లైం గ్రీన్, మిస్టీ బ్లాక్, షిమ్మర్ గోల్డ్ కలర్ ఆప్షన్లలో అందుబాటులో ఉంటుంది. ఐటెల్ ఏ50 ఫోన్ 720ఐ1612 పిక్సెల్స్ రిజొల్యూషన్ తోపాటు 6.6 అంగుళాల డిస్ ప్లే కలిగి ఉంటుంది. ఒక్టాకోర్ యూనిసోక్ టీ603 ప్రాసెసర్ తో పని చేస్తుంది. 4జీబీ ర్యామ్ విత్ 128 జీబీ ర్యామ్ వేరియంట్ గా వస్తుందని భావిస్తున్నారు. 8-మెగా పిక్సెల్ రేర్ కెమెరా, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 5-మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా ఉంటాయి. ఆండ్రాయిడ్ 14 ఓఎస్ సిస్టమ్ తో పని చేస్తుందీ ఫోన్. 5000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తున్న ఫోన్.. సెక్యూరిటీ కోసం సైడ్ మౌంటెడ్ ఫింగర్ ప్రింట్ సెన్సర్ కలిగి ఉంటుంది.

## హర్ ఘర్ తిరంగాఅభియాన్



**చింతపల్లి, ఆగస్టు 10 శాసనసభ న్యూస్:** భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆశయ సాధనలో భాగంగా చింతపల్లి మండల కేంద్రంలో మండల అధ్యక్షులు శివర్ల రమేష్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీజాతీయ అధ్యక్షుడు జగత్ ప్రకాష్ నడ్డా ఆదేశాల మేరకు శనివారం హర్ ఘర్ తిరంగ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో ఉన్నటువంటి మహనీయుల విగ్రహాలు, స్మారక చిహ్నాలు పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు విచ్చేసి దిశానిర్దేశం చేస్తూ మండల కేంద్రంలో ఉన్నటువంటి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ పరిసర పరిశుభ్రత, పూలమాలలు వేసినివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు సముద్రాల నగేష్, సీనియర్ నాయకులు కుక్కడపు రామకృష్ణ, దళిత మోర్చా నాయకులు నల్ల సైదులు, మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు మహేష్ గౌడ్, బీజేవైఎం జిల్లా నాయకులు కుందేళ్ళ చెన్న కేశవ, బీజేవైఎం మండల అధ్యక్షులు శ్రీశైలం, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి గజ్జ అభినవ్, బూత్ అధ్యక్షులు మోర వెంకటరమణ, రాపర్తి సతీష్, నాళ్ల శివకుమార్, శివర్ల నగేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రమానుగత పెట్టుబడులు పెరుగుతున్నాయ్



హైదరాబాద్: ఆర్థిక పెట్టుబడులపై ప్రజల్లో ఆసక్తి పెరుగుతోంది. అంతర్జాతీయంగా పలు అంశాలు దేశీయ స్టాక్ మార్కెట్‌పై ప్రభావం చూపిస్తున్నా, మదుపరులు క్రమానుగత పెట్టుబడులు (సిప్) కొనసాగిస్తున్నారు. గత ఎనిమిదేళ్లుగా సిప్‌ల ద్వారా మ్యూచువల్ ఫండ్లలోకి వస్తున్న మొత్తం 7.5 రెట్ల వరకు పెరిగింది. జులైలో జీవన కాల గరిష్ఠమైన రూ.23,331.75 కోట్ల మేరకు సిప్ రూపంలో స్టాక్ మార్కెట్లోకి వచ్చినట్లు భారతీయ మ్యూచువల్ ఫండ్ల సంఘం (యాంఫీ) శుక్రవారం వెల్లడించింది. జూన్‌లో ఈ మొత్తం రూ.21,262.22 కోట్లుగా ఉంది. గత 4 నెలలుగా చూస్తే, ఈ రూపేణ ఫండ్లలోకి వస్తున్న మొత్తం రూ.20వేల కోట్లకు పైగానే ఉంది. గత ఆర్థిక సంవత్సరం ఇదే సమయంలో వచ్చిన పెట్టుబడులతో పోలిస్తే ఈ మొత్తం 44% అధికమని యాంఫీ తెలిపింది. జులైలో కొత్తగా 72,61,928 సిప్ ఖాతాలు ప్రారంభమయ్యాయి. దీంతో ఈ ఖాతాల మొత్తం సంఖ్య 9,33,96,174కు చేరింది. ఏయూఎం రూ.65 లక్షల కోట్లకు చేరువగా: మ్యూచువల్ ఫండ్ల నిర్వహణలో ఉన్న ఆస్తుల విలువ (ఏయూఎం) జులై చివరకు రూ.64.96 లక్షల కోట్లకు చేరింది. జూన్ ఆఖరుకు ఈ మొత్తం రూ.61.15 లక్షల కోట్లుగా ఉంది. నికర పెట్టుబడులు జులైలో రూ.37,113 కోట్లుగా ఉన్నాయి. జూన్‌లో వచ్చిన రూ.40,608 కోట్లతో పోలిస్తే ఇది 9% తక్కువ. అయినా 2021 మార్చి నుంచి వరుసగా 41 నెలల పాటు నికర పెట్టుబడులు సానుకూలంగానే ఉన్నాయి. రిటైల్ మ్యూచువల్ ఫండ్ల ఫోలియోల సంఖ్య 15.89 కోట్లకు పైగా ఉంది. దీర్ఘకాలిక, క్రమానుగత పెట్టుబడుల గురించి మదుపరులలో అవగాహన పెరిగిందని యాంఫీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ వెంకట్ చలసాని వెల్లడించారు. ఆదాయపు పన్ను ఆదా కోసం ఉపయోగపడే ఈక్విటీ ఆధారిత పొదుపు పథకాలు (ఈఎల్ఎస్ఎస్) మినహా అన్ని విభాగాల్లోని ఫండ్లలోకి పెట్టుబడులు అధికంగానే వచ్చాయి.

## పప్పుధాన్యాల ధరలు దిగివస్తాయ్



న్యూఢిల్లీ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో పప్పు ధాన్యాల దిగుమతులు 40-45 లక్షల టన్నులకు పరిమితం కావచ్చని ఇండియా పల్సస్ అండ్ గ్రెయిన్స్ అసోసియేషన్(ఐపీజీఏ) అంచనా వేస్తోంది. గతేడాదిలో 47.38 లక్షల టన్నుల మేర దిగుమతి అయ్యాయి. ఈసారి వర్షాలు బాగా పడుతున్నందున, దేశీయంగా దిగుబడులు పెరిగి, రిటైల్ ధరలూ కిందకు దిగిరావొచ్చని ఐపీజీఏ ఛైర్మన్ బిమల్ కొఠారి తెలిపారు. తరచూ విధానాలు మారుతున్నందున, పప్పు ధాన్యాల మార్కెట్‌పై ప్రభావం పడుతోందని.. దీర్ఘకాల విధానం తీసుకురావాలని కేంద్రాన్ని ఐపీజీఏ కోరుతోంది. పసుపు బఠానీలపై దిగుమతి సుంకం విధించాలనీ డిమాండ్ చేసింది. కందిపప్పు 10 లక్షల టన్నులు చాలు: ఈ ఏడాది 10 లక్షల టన్నుల కంది పప్పు దిగుమతులు సరిపోతాయి. గత ఆర్థిక సంవత్సరం ఇవి 16 లక్షల టన్నులుగా ఉన్నాయని కొఠారి తెలిపారు. పసుపు బఠానీ దిగుమతులు కూడా తగ్గొచ్చని ఆయన అన్నారు. 'వర్షాలూ బాగా కురుస్తుండడంతో ఈసారి ఖరీఫ్ సీజనులో పప్పుధాన్యాల సాగు పరిమాణం పెరగనుంది. దేశీయ దిగుబడి మెరుగవుతుంది. టోకు మార్కెట్లో ఇప్పటికే ధరలు తగ్గాయి. మరింత తగ్గొచ్చ'ని కొఠారి అంటున్నారు.

# అక్రమ కట్టడాలపై ఉక్కుపాదం



**హైదరాబాద్ :** హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ కట్టడాలపై ఉక్కుపాదం మోపుతోంది. గతంలో నిర్మించిన అక్రమ కట్టడాలు, ప్రభుత్వ స్థలాలు ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలను కూల్చివేయడంపై జీహెచ్ఎంసీ అధికారులు ముందుకు సాగుతున్నారు. ఈ క్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని మైలార్ దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో కబ్జాకు గురైన ప్రభుత్వ స్థలాన్ని తిరిగి ప్రభుత్వానికి అందుబాటులోకి తెచ్చే ప్రయత్నం చేస్తున్నారు. భారీ భద్రత బలగల నడుమ రాజేంద్రనగర్ లో శనివారం నాడు స్థలాన్ని కొలిచి, అక్రమ నిర్మాణాలను జేసీబీలతో కూల్చివేస్తున్నారు.

ఎంఐఎం ఎమ్మెల్యే అరెస్ట్, పీఎస్ కు తరలింపు

అక్రమ నిర్మాణాలను కుల్చివేస్తుంటే అడ్డుకునే ప్రయత్నం చేసిన ఎంఐఎం ఎమ్మెల్యే మహ్మద్ ముబీన్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సిబ్బంది చేపట్టిన అక్రమ నిర్మాణాల కూల్చివేతను బహదూర్ పుర ఎమ్మెల్యేని మహ్మద్ ముబీన్ అడ్డుకునే ప్రయత్నం చేశారు. నిర్మాణాలను కూల్చివేయవద్దని పోలీసులు, సిబ్బంది వాగ్వాదానికి దిగారు. రాజేంద్రనగర్ డిసిపి ఆధ్వర్యంలో ప్రభుత్వ భూములను తిరిగి స్వాధీనం చేసుకుంటుండగా, అడ్డుకునే ప్రయత్నం చేసిన ఎంఐఎం ఎమ్మెల్యే మహ్మద్ ముబీన్ ను పోలీసులు అరెస్ట్ చేసి, పీఎస్ కు తరలించారు. బహదూర్ పురలోని శాస్త్రిపురంలో ఖీబీనని-బీట-టజీబీశ్రీజీ ఒజీనవ లో అక్రమ నిర్మాణాలను కూల్చేందుకు జీహెచ్ఎంసీ సిబ్బంది, హెచ్ఎండిఏ ( హైడ్రా ) సిబ్బంది చర్యలు చేపట్టింది. చెరువు ఫుల్ ట్యాంక్ లెవల్ వరకు కట్టిన అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. ఏ అనుమతులు లేకుండా, ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలను సిబ్బంది కూల్చివేస్తున్నారు. ఇందుకోసం ముందు జాగ్రత్తగా భారీ ఎత్తున పోలీసులను అక్కడ మోహరించారు. అనంతరం భారీ భద్రత నడుమ జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ హైడ్రా సిబ్బంది అక్రమ కట్టడాలను కూల్చివేస్తున్నారు. నగరంలో చెరువులు, చిన్న చిన్న నీటి కొలనులను ఆక్రమించి కట్టిన నిర్మాణాలపై ఉక్కుపాదం మోపాలని సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల ఆదేశించడం తెలిసిందే. దాంతో రంగంలోకి దిగిన జీహెచ్ఎం, హెచ్ఎండీఏ సిబ్బంది అక్రమ కట్టడాలను కూల్చివేస్తూ ముందుకు సాగుతున్నాయి. ఆ సమయంలో కాలనీలో ఎవరిని కూడా బయటికి లోనికి రానియకుండా కట్టుదిట్టమైన భద్రతా బలగాలు అక్కడ మోహరించాయి. స్థానిక ప్రజా ప్రతినిధులను, మీడియాను సైతం ఆ ప్రాంతంలోకి అనుమతించలేదని పోలీసులు, అధికారులపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# ప్రజా సమస్యల తక్షణ పరిష్కారమే 'జన నాడి' ముఖ్యోద్దేశం

**గుంజపడుగు లో ప్రజల వద్దకే దుద్దిల్ల శ్రీను బాబు**

**ప్రజల సమస్యలు వింటూ, ప్రజల వద్దే పరిష్కారానికి కృషి**

**నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటా**



**మంథని :** మంథని నియోజకవర్గంలో నెలకొన్న ప్రజా సమస్యల తక్షణ పరిష్కారమే 'జన నాడి' ముఖ్యోద్దేశం అని శ్రీపాద ట్రస్ట్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ యువనేత, మంత్రి శ్రీధర్ బాబు సోదరుడు దుద్ధిల్ల శీను బాబు అన్నారు.శనివారం మంథని మండలం గుంజపడుగు గ్రామంలో జననాడి కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజా సమస్యలను తెలుసుకొని ప్రజల వద్ద నుండి వినతులు స్వీకరించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలల్లో సగానికి పైగా సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరించారు. మిగతా సమస్యలను డైరీలో నమోదు చేసు కొని త్వరలోనే సమస్యలు పరిష్కారం అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఆనారోగ్యం గా ఉన్న ప్రజల వివరాలు తెలుసుకొని పలాన రోజు పేషెంట్ వస్తారు పేషెంట్ వివరాలు గురుంచి ఆసుపత్రి సిబ్బంది తో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఈ సందర్భంగా శ్రీను బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి ఉండి ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా పాలన కొనసాగిస్తుందన్నారు. ఎన్నికలల్లో ఇచ్చిన హామీల మేరకు వాగ్దానాలన్ని నెరవేరస్తూ రాష్ట్రంలో ప్రజా పాలన సాగిస్తున్నారని తెలిపారు.మంథని నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడం కోసం తాను ఎప్పుడు అందుబాటులో ఉంటానని అన్నారుగ్రామ ప్రజల యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆయిలి ప్రసాద్, మంథని మున్సిపల్ చైర్మన్ పెంద్రు రమ సురేష్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పూదరి శంకర్, మీటుకు రామ్మూర్తి, వడ్లకొండ రాజు, రాము, ఎరుకల ప్రవీణ్, మాజీ ఎంపీపీ కొండా శంకర్ జనగామ నర్సింగరావు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్, సోషల్ మీడియా ఇన్చార్జ్ ఆరేలి కిరణ్ గౌడ్, నాయకులు సమ్మయ్య, మబ్బు శ్రీనివాస్, బొల్లి శంకర్, నాగరాజు లతోపాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళపై లాఠీ చేసుకున్న పోలీసులు

**కరీంనగర్ :** జిగిత్యాల జిల్లా మెట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో జరిగిన ఓ ఘటన ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతోంది. ఓ మహిళను గౌరవించకుండా దురుసుగా ప్రవర్తించిన తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఫ్రెండ్లీ పోలీసింగ్ అని చెప్పుకొనే ఖాకీలు ఇలా ప్రవర్తించడమేంటని ప్రశ్నలు వినిపిస్తున్నాయి. జగిత్యాల జిల్లా మెట్పల్లి పోలీస్ స్టేషన్లో ఓ మహిళ పట్ల ఏఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్ వ్యవహరించిన తీరు పలు విమర్శలకు దారితీస్తుంది. పోలీస్ స్టేషన్‌కు వచ్చిన మహిళ అక్కడే ఉన్న ఓ వ్యక్తితో గొడవపడుతోంది. ఆ సమయంలో అక్కడ వారితో మాట్లాడుతున్న ఏఎస్ఐ అనుసరించిన తీరు ఇప్పుడ వివాదాస్పదంగా మారింది. వ్యక్తితో గొడవపడుతున్న మహిళను సముదాయించాల్సింది పోయి ఆమెపై లాఠీ ఎత్తారు ఏఎస్ఐ. ఆయనకు మరో కానిస్టేబుల్ వంతపాడారు. ఇద్దరూ ఆమెను చేతులతో పక్కకు నెట్టేసి లాఠీతో అదిలించారు. లాఠీ తీసుకొని ఆమెను కొడుతూ మహిళను అక్కడి నుంచి వెళ్లగొడుతున్న వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతోంది. ఏఎస్ఐ ఆమెను లాఠీతో కొడుతుంటే అప్పుడే వచ్చిన హెడ్ కానిస్టేబుల్ ఆమెను పక్కకు నెట్టేస్తున్నాడు. ఆమె ఏదో చెబుతున్నా వారి పట్టించుకోవడం లేదు. వారితో ఉన్న మహిళా హోంగార్డుతో చెప్పి ఆమెను సముదాయించాల్సింది పోయి వారే రంగంలోకి దిగి మహిళను నెట్టేయడం, కొట్టడంపై విమర్శలు వస్తున్నాయి. ఈ వీడియోను అక్కడే ఉన్న కొందరు స్థానికులు షూట్ చేసి వాట్సాప్‌లో ఫార్వార్డ్ చేస్తున్నారు. మహిళ పట్ల దురుసుగా ప్రవర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రజలను రక్షించాల్సి రక్షకబటులే ఇలా మారడం ఏంటని ప్రశ్నిస్తున్నారు స్థానికులు. బహిరంగ ప్రదేశంలోనే పోలీసులు ఇలా ఉంటే స్టేషన్‌లోపల పరిస్థితి ఏంటనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది. రాష్ట్రంలో ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటున్న ఉన్నతాదికారులు చెబుతున్నా క్షేత్రస్థాయి సిబ్బంది మాత్రం అవేమీ పట్టడం లేదని విమర్శిస్తున్నారు. మనుషలంటే లెక్కలేదని స్త్రీలనే గౌరవం లేకుండా ఇలా లాఠీతో కొట్టడం ఏంటని నిలదీస్తున్నారు. అక్కడ ఏం జరిగి ఉన్నప్పటికీ అలా చేయడం తప్పని అంటున్నారు.

## బీఫార్మశీ స్టూడెంట్ ఆత్మహత్య

**హైదరాబాద్ :** ఫార్మసీ చదువుతున్న యువతకి సోషల్ మీడియా ద్వారా ఓ యువకుడు పరిచయం అయ్యాడు. తర్వాత ప్రేమించమని వెంటపడ్డాడు. తన ప్రేమను నిరాకరించడంతో వేధించడం మొదలుపెట్టాడు. చివరికి వేధింపులు తాళలేక ఆ యువతీ నాలుగు అంతస్తుల బిల్డింగ్ పై నుండి దూకి ఆత్మహత్యకు పాల్పడింది. ఈ విషాద ఘటన సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం దోమడుగు చోటు చేసుకుంది.దోమగుడ ప్రాంతానికి చెందిన బీఫార్మసీ స్టూడెంట్ తేజస్విని అదే గ్రామానికి చెందిన శ్రీహరి ఇంస్టాగ్రామ్‌లో ఐదు నెలల క్రితం పరిచయం అయ్యాడు. అప్పటి నుంచి ఇద్దరు మధ్య ఫ్రెండ్లీ చాటింగ్ కొనసాగుతోంది. గత కొద్ది రోజుల నుంచి శ్రీహరి ఇంస్టాగ్రామ్‌లో ప్రేమిస్తున్నాను అంటూ ఒత్తిడి చేశాడు. ఇది తెలిసిన తల్లిదండ్రులకు పెద్దల దృష్టికి తీసుకెళ్లింది తేజస్విని. గ్రామ పెద్దల సమక్షంలో పంచాయితీ పెట్టి మందలించారు. అయినా తన తీరు మార్చుకోకుండా శ్రీహరి, తేజస్విని ని మరింత వేధింపులకు గురి చేశాడు.దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన తేజస్విని రాత్రి తాను ఉంటున్న బిల్డింగ్‌లో నాలుగో అంతస్తు పైకి వెళ్లి కిందకు దూకి ఆత్మహత్య చేసుకుంది. తీవ్రంగా గాయపడ్డ ఆమెను తల్లిదండ్రులు సూరారంలోని ప్రైవేట్ హాస్పిటల్ కు తరలించారు. అయితే, అప్పటికే మరణించినట్లు వైద్యులు ధృవీకరించారు. ఈ ఘటనకు సంబంధిచి కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## మహిళా రైతులతో మంత్రి పొన్నం మాటామంతి

**హుస్నాబాద్ :** హుస్నాబాద్ నియోజకవర్గంలోని సైధాపూర్ వెళ్తుండగా మార్గ మధ్యంలో వ్యవసాయ పనులు చేస్తూ అక్కడి మహిళలతో మంత్రి పొన్నం ప్రభాకర్ ముచ్చటించారు. వ్యవసాయ పనులు ఎలా జరుగుతున్నాయని ఆరా తీసారు. తమ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 2 లక్షల రుణమాఫీ అమలు చేస్తుందని అన్నారు. ఇప్పటి వరకు లక్ష 50 వేల రూపాయల వరకు రుణమాఫీ ఎంత మందికి వర్తించిందని అడిగారు. తమందరికి రుణమాఫీ పూర్తైందని మహిళా రైతులు మంత్రికి వివరించారు.. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఆర్టీసి లో ఉచితంగా ప్రయాణం చేస్తున్నామని వేరే గ్రామాలకు కూడా పనుల నిమిత్తం పోతున్నామని సరోజ అనే రైతు తెలిపింది. ఉచిత బస్సు ప్రయాణం వల్ల తమకి డబ్బులు ఆదా అవుతున్నాయని వెల్లడించారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వస్తుందని గతంలో కరెంట్ బిల్లులు చెల్లించేదని డబ్బులు ఆదా అవుతున్నాయని అన్నారు. తనకి రేషన్ కార్డులు,ఇళ్లు మంజూరు చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ గారిని కోరాం

# సుంకిశాలలో రాజకీయ చిచ్చు



**నల్గొండ :** రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంపై అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ ల మధ్య రాజకీయ యుద్ధం కొనసాగుతోంది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ మహానగరం దాహార్తీ తీర్చే సుంకిశాల తాగునీటి పథకం చుట్టూ రాజకీయ రంగు పులుముకుంటోంది. సుంకిశాల పంప్ హౌజ్ నీట మునగడానికి కారణం ఎవరన్నదానిపై పరస్పరం విమర్శలు దాడి చేసుకుంటున్నాయి. సుంకిశాల ప్రాజెక్టు విషయంలో ప్రభుత్వం అసత్య ప్రచారం చేస్తోందని,మంచి జరిగితే మాది, చెడు జరిగితే మీది అన్నట్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని బీఆర్ఎస్ ధ్వజమెత్తుతోంది.సుంకిశాల ఘటనను కూడా గత ప్రభుత్వం మీదికి నెట్టేసి చేతులు దులుపుకోవాలని ప్రయత్నిస్తున్నదని మండిపడుతోంది. సుంకిశాల పాపం ముమ్మాటికీ బీఆర్ఎస్‌దేనని, తప్పును కాంగ్రెస్ పైకి నెట్టాలని చూస్తున్నారని ఈ సంఘటనపై న్యాయ విచారణ జరిపిస్తామని, వాస్తవాలను ప్రజల ముందు చూపెడతామని కాంగ్రెస్ అంటోంది. మసిపూసి బట్టమీద కాల్చివేస్తే సహించేది లేదని కాంగ్రెస్ హెచ్చరిస్తోంది. దీంతో సుంకిశాల కేంద్రంగా రాష్ట్ర రాజకీయాలు మరోసారి వేడెక్కుతున్నాయి.హైదరాబాద్ మహానగర ప్రజల దాహార్తి తీర్చేందుకు నల్గొండ జిల్లా పెద్దవూర మండలం సుంకిశాల వద్ద ఉమ్మడి ఏపీ సీఎంగా కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఉన్న సమయంలో పనులు చేపట్టారు. జిల్లాకు చెందిన సీపీఎం, టీడీపీ వర్గాలు అడ్డుకున్నారు. సుంకిశాల నుండి జిల్లాకు తాగునీరు ఇవ్వకుండా హైదరాబాద్ కు ఎలా తరలిస్తారంటూ ఆందోళన చేపట్టారు. ఆ సమయంలో ఏర్పాటు చేసిన కోట్ల కార్యక్రమం సందర్భంగా జరిగిన పోలీస్ ఫైరింగ్ లో ఎస్ఐ చనిపోవడంతోపాటు ఇద్దరు తీవ్రంగా గాయపడదంతో సుంకిశాల పథకం అటకెక్కింది. ఆ తర్వాత అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయంతో ఎలిమినేటి మాధవరెడ్డి ఎత్తిపోతల పథకం రూపు దిద్దుకుంది. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో పూర్తి స్థాయిలో ప్రారంభమైంది. నాగార్జునసాగర్ రిజర్వాయర్ ద్వారా పుట్టంగండి వద్ద ఎత్తిపోతల ద్వారా అక్కంపల్లి రిజర్వాయరు నుంచి కోదండాపూర్ వాటర్ ట్రీట్ మెంట్ ప్లాంట్ కు నీటిని చేర్చి, అక్కడ శుద్ధి చేసి రోజుకు మూడు దశల్లో 270 ఎంజీడీల నీటిని తరలిస్తున్నారు.

**సుంకిశాల ప్రాజెక్టు?**

నాగార్జునసాగర్ జలాశయం డెడ్ స్టోరేజీలో ఉన్నప్పుడు నీటిని లిఫ్ట్ చేయడం కష్టంగా మారి జంట నగరాలకు తాగునీటి కటకట ఏర్పడుతోంది. జంట నగరాలకు భవిష్యత్ తాగునీటి అవసరాల దృష్ట్యా రూ.2215 కోట్ల అంచనా వ్యయంతో ఈ ప్రాజెక్టు నిర్మాణానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ పనులకు 2022 మే 14వ తేదీన నాటి మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావులు శంకుస్థాపన చేశారు. నగర విస్తరణను దృష్టిలో పెట్టుకుని 50 ఏళ్ల నాటికి 2072లో 70.97 టీఎంసీల నీరు అవసరం ఉంటుందని అంచనాతో సుంకిశాల ఇన్‌టేక్ వెల్ పంపింగ్ స్టేషన్‌ను ఎమర్జెన్సీ పంపింగ్ అనే సమస్య లేకుండా ప్లాన్ చేసింది.

పెద్దవూర మండలం సుంకిశాల ప్రాజెక్టు వద్ద ఇన్‌టేక్ వెల్ పంపింగ్ స్టేషన్ నిర్మాణ పనులు 70 శాతం పూర్తయ్యాయి. వివిధ లోతుల్లో నీటిని తీసుకునేందుకు వీలుగా పంప్ హౌస్ నుంచి మూడు సొరంగాలు(టన్నెళ్లు) నిర్మిస్తున్నారు. నాగార్జున సాగర్ జలాశయంలో 455 అడుగుల లోతు నుంచి నీటిని తీసుకునేందుకు వీలుగా మొదటి సొరంగాన్ని, 450 అడుగుల లోతు నుంచి తీసుకునేందుకు రెండోది, 547 అడుగుల లోతు నుంచి నీటిని తీసుకునేందుకు మూడోది నిర్మిస్తున్నారు. పంప్ హౌస్, కృష్ణానదికి మధ్య కేవలం 192 మీటర్లు మాత్రమే దూరం ఉంది. వరద వచ్చిన సమయంలో ఆ ఉధృతి తాకిడి పంప్ హౌస్ లోకి చేరకుండా రక్షణ గోడ (రిటెయినింగ్ వాల్) నిర్మించారు. వచ్చే వేసవిలోగా నీరు అందించాలనే ఉద్దేశంతో మధ్య టన్నెల్ పనులు పూర్తిచేసే క్రమంలో సంపువైపు టన్నెల్ ముందు భారీ గేటు ఏర్పాటు చేశారు.

**నీటమునిగిన పంప్ హౌస్..**

నాగార్జునసాగర్ కు భారీగా వరద నీరు పోటెత్తడం, ఒక్కసారిగా పంప్ హౌస్ రెండో సొరంగ మార్గం నుంచి ప్రవాహం ఉధృతంగా రావడంతో టన్నెల్ ముందు భాగంలో నిర్మాణంలో ఉన్న గేటుతోపాటు రక్షణ గోడలోని ఒక ప్యానెల్ కొట్టుకుపోయాయి. దీంతో 83 మీటర్ల లోతులో ఉన్న పంప్ హౌస్ లోని సంపు పూర్తిగా నీటితో నిండిపోయింది.

**ఘటనపై ఉన్నత స్థాయి విచారణ?**

మరోవైపు రిజర్వాయర్ వైపు ఉన్న మట్టిని తొలగించారు. ఈ ఏడాది ఆగస్టు చివరి నాటికిగానీ మధ్య టన్నెల్ స్థాయి వరకు వరద రాదని అధికారులు భావించారు. 'దానికి భిన్నంగా దాదాపు 3.5 లక్షల క్యూసెక్కుల ఇన్ ఫ్లో రావడంతో సాగర్ వద్ద అకస్మాత్తుగా ఒత్తిడి పెరిగి టన్నెల్లోకి భారీ వరద చేరింది. దీంతో టన్నెల్ గేటు ధ్వంసమై, దానికి అనుసంధానంగా ఉన్న రక్షణగోడ కూలిపోయి, వరద నీటితో పంప్ హౌస్ మునిగిపోయిందని జలమండలి అధికారులు చెబుతున్నారు. రక్షణ గోడకు సంబంధించి మూడు బ్లాకులు ఉండగా, మధ్యలో ఉన్న టెన్నెల్ ప్యానెల్ మాత్రమే కూలిందని, మరమ్మతులు చేయాల్సిన బాధ్యత ఆ సంస్థదేనని స్పష్టం చేశారు. ప్రస్తుత నీటిమట్టం తగ్గిన తర్వాత దెబ్బతిన్న సైడ్ వాల్ భాగాన్ని నిర్మాణ సంస్థ సొంత ఖర్చుతో పునర్నిస్తుందని జలమండలి వివరించింది. ఈ పునర్మిర్మాణ పనులకు సుమారు రూ.20 కోట్ల వరకు ఖర్చు అవుతుందని ప్రాథమికంగా అంచనా వేసింది. ఆ ఘటనపై బోర్డు స్థాయిలో ఉన్నత ఇంజినీర్లతో, ఒక విచారణ కమిటీ ఏర్పాటు చేసినట్లు జలమండలి స్పష్టం చేసింది. ఈ ఘటనతో హైదరాబాద్ తాగునీటి సరఫరాకు ఎలాంటి ఆటంకం లేదని జలమండలి వివరించింది.

ప్రమాదాన్ని ఎందుకు దాచి పెట్టారు.. కేటీఆర్

50 ఏళ్లు హైదరాబాద్ లో నీటికి ఇబ్బంది రాకుండా కేసీఆర్ ముందు చూపుతో ఈ సుంకిశాల ప్రాజెక్ట్ పూర్తి చేశారని, రాష్ట్ర ప్రభుత్వ పర్యవేక్షణ లోపం వల్ల పంపు హౌస్ రక్షణ గోడ కూలిపోయిందని కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్రతో వ్యవహరించిందని, అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నప్పుడే సుంకిశాల ప్రమాదం జరిగితే హౌస్ లో ఎందుకు ప్రకటన చేయలేదని, వారం రోజులు ఈ ప్రమాదాన్ని దాచి పెట్టారని కేటీఆర్ మండి పడుతున్నారు. ఈ డ్యామేజ్ పై జుడీషియరి ఎంక్వైరీ జరిపించాలని డిమాండ్ చేశారు. సుంకిశాల ప్రాజెక్టు విషయంలో ప్రభుత్వం అసత్య ప్రచారం చేస్తోందని, మంచి జరిగితే మాది.. చెడు జరిగితే మీది అన్నట్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని కేటీఆర్ ధ్వజమెత్తారు. సుంకిశాల ఘటనను కూడా గత ప్రభుత్వం మీదికి నెట్టేసి చేతులు దులుపు కోవాలని ప్రయత్నిస్తున్నదని కేటీఆర్ మండిపడ్డారు.

**సుంకిశాల పాపం ముమ్మాటికి బీఆర్ఎస్ దే- కాంగ్రెస్..**

సుంకిశాలలో కూలిన రిటైనింగ్ సైడ్?వాల్?, నీట మునిగిన ఇన్?టెక్ వెల్, పంపింగ్ స్టేషన్?ను శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు పరిశీలించారు. ఘటన జరిగిన తీరు, కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. సుంకిశాల ప్రాజెక్టును ఎందుకు ప్రారంభించారో కేసీఆర్, కేటీఆర్ కే తెలియాలి, జంట నగరాలకు తాగునీరు అందించేందుకు సుంకిశాల అవసరం లేదని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. ఇది కేసీఆర్ మానస పుత్రికనో లేక కేటీఆర్ మానస పుత్రికనో అర్థం కావడం లేదని అన్నారు. కేటీఆర్ రాజకీయ విమర్శలు చేయడం సరికాదని, కాంగ్రెస్ పార్టీ పై విమర్శలు చేయడం సరికాదని గుత్తా అన్నారు.

సుంకిశాలలో జరిగిన ఘటన చిన్నదని, నష్టం కూడా తక్కువేనని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. దీంతో ప్రజలకు, ప్రభుత్వానికి ఎలాంటి నష్టం లేదని స్పష్టం చేశారు. సుంకిశాల అన్ని పనులు ఃఖీా హయంలోనే జరిగాయని,ఃఖీా ఎందుకు విమర్శలు చేస్తున్నారో అర్థం కావడం లేదని అన్నారు. సుంకిశాలలో కూలిన రిటైనింగ్ సైడ్?వాల్?, ఇన్?టెక్ వెల్, పంపింగ్ స్టేషన్? నీట మునిగిన విషయం సోషల్ మీడియా ద్వారానే ప్రభుత్వానికి తెలిసిందని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఘటన జరగగానే ప్రభుత్వం స్పందించిందని చెప్పారు. మొత్తంగా సుంకిశాల కేంద్రంగా అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ ల మధ్య సాగుతున్న మాటల యుద్ధం ఏ టర్న్ తీసుకుంటుందో చూడాలి.



# స్మోకింగ్‌తో లంగ్స్ మాత్రమే కాదు.. ఈ అవయవాలు కూడా దెబ్బ తింటాయి..

ధూమపానం ఆరోగ్యానికి హానికరమని తెలిసిందే. ఎన్నో రకాల అనారోగ్య సమస్యలకు స్మోకింగ్ కారణమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. స్మోకింగ్ అనగానే సహజంగా శ్వాసకోశ సంబంధిత సమస్యల్లు వస్తాయని అనుకుంటాం. అయితే స్మోకింగ్ వల్ల కేవలం ఊపిరితిత్తులపైనే కాకుండా ఇతర అవయవాలపై కూడా ప్రభావం పడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇంతకీ స్మోకింగ్ వల్ల శరీరంలో ఏయే భాగాలపై ప్రభావం పడుతుందో ఇప్పుడు తెలుసుకుందాం. ప్రపంచ ఆరోగ్య సంస్థ లెక్కల ప్రకారం.. భారతదేశంలో ప్రస్తుతం 15 ఏళ్లు పైబడిన 20 కోట్ల మంది ప్రజలు ధూమపానానికి బానిసలుగా మారారని చెబుతున్నాయి. ధూమపానం అలవాటు దీర్ఘకాలంగా ఉన్న వారిలో తీవ్రమైన వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంటుందని చెబుతున్నారు. 99 శాతం ఊపిరితిత్తుల క్యాన్సర్ కేసులకు స్మోకింగ్ కారణమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. స్మోకింగ్ హృదయనాళ వ్యవస్థను పాడు చేస్తాయని చెబుతున్నారు. శరీరంలోకి ప్రవేశించిన నికోటిన్ రక్తనాళాల సంకోచానికి కారణమవుతుంది. ఈ కారణంగానే శరీరలో రక్త ప్రసరణ ఆగిపోతుంది. ధూమపానం చేసేవారికి రక్తం గడ్డకట్టడం, రక్తపోటు వంటి సమస్యలు రావడానికి ఇదే ప్రధాన కారణం. దీంతో గుండె పోటు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఇక స్మోకింగ్ మెదడు ఆరోగ్యంపై కూడా ప్రభావం చూపుతుందని నిపుణులు చెబుతున్నారు. నికోటిన్ కేంద్ర నాడీ వ్యవస్థలో అంతరాయాన్ని కలిగిస్తుంది. నికోటిన మెదడు నరాలను చెడుగా ప్రభావితం చేస్తాయి. దీంతో ఆలోచించే సామర్థ్యం తగ్గుతుంది. దీంతో ఒత్తిడి, ఆందోళన, డిప్రెషన్ వంటి సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. ఇక స్మోకింగ్ వల్ల జీర్ణ వ్యవస్థ సైతం దెబ్బతింటుంది. మలబద్ధకం, అజీర్ణం, గ్యాస్, అసిడిటీ, ఆకలి లేకపోవడం వంటి అనేక సమస్యలకు కూడా స్మోకింగ్ కారణంగా చెబుతున్నారు. అలాగే స్మోకింగ్ వల్ల దంతాలు కూడా పాడయ్యే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఇది చిగుళ్లలో తీవ్రమైన ఇన్ఫెక్షన్‌కు కారణమవుతుంది. చిగుర్ల నుంచి రక్తం వస్తుంది.

# ఆస్తి సమస్యలతో ఇబ్బందిపడుతున్నారా!


ప్రతి ఒక్కరి జీవితంలో కష్టాలు సమస్యలు ఉండడం అన్నది సహజం. వాటిని ఎదుర్కొన్నప్పుడే జీవితం సంతోషమ యంగా ఉంటుందని చెబుతూ ఉంటారు. అయితే చాలా మంది కష్టాలు సమస్యల నుంచి గట్టెక్కించమని దేవుళ్లను ప్రార్థిస్తూ ఉంటారు. మరీ ముఖ్యంగా ఎక్కువ శాతం మంది ఇబ్బంది పడే వాటిలో డబ్బు సమస్య కూడా ఒకటి. సంపాదించిన డబ్బులు చేతిలో మిగలకపోగా అదనంగా అప్పులు చేయాల్సి వస్తోందని చాలామంది తెగ బాధపడుతూ ఉంటారు. మరి అలాంటప్పుడు ఏం చేయాలో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. సంపదకు దేవత అయిన లక్ష్మి, అలాగే హనుమంతుడు వారి ధైర్యానికి ప్రసిద్ధి చెందారు, భక్తికి దేవతలు. వారిని పూజించడం, ఆయా మంత్రాలను జపించడం వల్ల మనలోని బాధలు తొలగిపోతాయట. మరి లక్ష్మీదేవిని అలాగే హనుమంతుడిని పూజిస్తే ఎలాంటి ఫలితాలు కలుగుతాయో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. లక్ష్మి, హనుమంతల పూజింపడం వల్ల మన సమస్యలు చాలా వరకు తీరుతాయట. ముఖ్యంగా డబ్బు సమస్యలు ఆస్తి సమస్యలు ఉన్నవారు ఎలాంటి పూజలు చేయాలో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. లక్ష్మీ, హనుమంత పూజల వల్ల మీ ఆర్థిక సమస్యలు ఏవైనా ఉన్న కూడా తీరుతాయట. ప్రతి రాత్రి పడుకునే ముందు హనుమాన్ మంత్రాన్ని జపించాలట. ఇంతకీ ఆ మంత్రం ఏంటి అన్న విషయానికి వస్తే.. "మనోజవం మారుతతుల్య వేగం జితేంద్రియం బుద్ధమతం వారిష్టం, వటతమజం వానరాయకామ్యముక్కం శ్రీరామ దత్తం సర్ణ సర్పణం" పురుషులు ఈ మంత్రాన్ని జపించి హనుమంతుడిని పూజిం చవచ్చుట. ఈ మంత్రాన్ని స్నానం చేసిన తర్వాత లేదా రాత్రి పఠించవచ్చని చెబుతున్నారు. ఒకవేళ మీ ఇంట్లో ప్రతికూల కారకాలతో వ్యక్తికి సమస్యలు ఉంటే, రెండు సాధారణ పరిష్కారాలను అనుసరించవచ్చని చెబుతున్నారు. ప్రతికూల సమస్యలతో బాధపడేవారు హనుమాన్ ఆరాధన లక్ష్మీ ఆరాధన చేయవచ్చుట.





# వరలక్ష్మి వ్రతం చేస్తున్నారా..

స్త్రీలు ఎంతో ఇష్టంగా జరుపుకునే ముఖ్యమైన పండుగలలో వరలక్ష్మి వ్రతం కూడా ఒకటి. అమ్మవారిని చాలా చక్కగా అందంగా అలంకరించి ఈ వరలక్ష్మి వ్రతాన్ని జరుపుకుంటూ ఉంటారు. ఈ వరలక్ష్మీ వ్రతాన్ని శ్రావణమాసంలో జరుపుకుంటారు అన్న విషయం మనందరికీ తెలిసిందే. అయితే కొంతమంది అమ్మవారిని పూజిస్తారు కానీ అమ్మవారికి ఎలాంటి పుష్పాలు అంటే ఇష్టం ఎలాంటి నైవేద్యాలు అంటే ఇష్టం అన్న విషయం తెలియదు. మరి మీరు కూడా వరలక్ష్మీ వ్రతాన్ని జరుపుకుంటుంటే అమ్మవారికి ఎలాంటి పూలను సమర్పించాలి. ఎలాంటి నైవేద్యాలను సమర్పించాలో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. ఈ ఏడాది ఆగస్టు 16వ తేదీన వరలక్ష్మీ వ్రతాన్ని జరుపుకున్నారు. వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించే మహిళలు ఎంతో భక్తి శ్రద్ధలతో అమ్మవారికి పూజ చేయడం వల్ల అమ్మవారి అనుగ్రహం తమపై కలిగి ఏ విధమైనటువంటి కష్టాలు లేకుండా తమ కుటుంబాన్ని అభివృద్ధిలో నడిపిస్తూ, తన మాంగల్యాని పదికాలాల పాటు చల్లగా కాపాడుతుందని మహిళలు పెద్ద ఎత్తున వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహిస్తారు. మరి అమ్మవారికి ఎలాంటి పుష్పాలు ఇష్టం అన్న విషయాన్ని వస్తే.. అమ్మవారి అలంకరణలో భాగంగా కలువ పువ్వులు, మొగలి పువ్వులు, సంపెంగ పూలు, మల్లె పువ్వులతో పూజ చేయటం వల్ల అమ్మవారికి ఎంతో ప్రీతి చెంది ఆమె అనుగ్రహం కలుగుతుందట. ముఖ్యంగా వరలక్ష్మీ వ్రతం చేసేవారు అమ్మవారికి ఇష్టమైన తొమ్మిది రకాల పిండి వంటలు సమర్పిస్తే ఇంకా మంచి ఫలితాలు కలుగుతాయని చెబుతున్నారు. మరి అమ్మవారికి ఇష్టమైన ఆ తొమ్మిది రకాల పిండి వంటలు ఏంటి అన్న విషయానికి వస్తే.. పూర్ణం బూరెలు, బొబ్బట్లు, పులగం, చలిమిడి, సెనగలు, వడపప్పు, పులిహోర, కేసరి, పంచా మృతాలను నైవేద్యంగా సమర్పించి పూజ చేయటం వల్ల అమ్మవారి అనుగ్రహం మనపై ఉంటుంది. ఈ విధంగా వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించిన తర్వాత అమ్మవారి కథ చదివి సాయంత్రం ఐదుగురు లేదా తొమ్మిది మంది ముత్తైదువులను ఇంటికి పిలిచి వారికి పసుపు కుంకుమలతో పాటు పండ్లు వాయనంగా ఇవ్వడం వల్ల అమ్మవారి అనుగ్రహం ఎల్లవేళలా మనపై ఉంటుందట. అయితే వరలక్ష్మీ వ్రతం చేసే వారు తప్పనిసరిగా ఉపవాసంతో వరలక్ష్మీ వ్రతం చేయటం ఎంతో మంచిదని పండితులు చెబుతున్నారు. కాబట్టి వరలక్ష్మీ వ్రతాన్ని చేసేవారు పైన చెప్పిన విధంగా అమ్మవారిని ఆ పూలతో అమ్మవారిని అలంకరించి నైవేద్యాలు సమర్పించడం వల్ల కోరిన కోరికలు తీర్చి అమ్మవారి అనుగ్రహం తప్పకుండా కలుగుతుందని చెబుతున్నారు.



# కొబ్బరి పువ్వు తింటే బోలెడు బెనిఫిట్స్!

కొబ్బరి పువ్వులో కూడా పుష్కలమైన ప్రయోజనాలను కలిగి ఉంది. ఇందులో డైటరీ ఫైబర్, కాల్షియం, పొటాషియం, మెగ్నీషియం, మాంగనీస్, ఫాస్పరస్ వంటి ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. ఇందులో కార్బోహైడ్రేట్లు, కరిగే చక్కెరలు కూడా ఉన్నాయి. కొబ్బరి పువ్వు తినడం వల్ల అలసట, నీరసం వంటి సమస్యలను దూరం చేస్తుంది. కొబ్బరి పువ్వులో ఉండే యాంటీవైరల్, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్, యాంటీ పరాన్నజీవి వల్ల మన రోగనిరోధక శక్తి పెరుగుతుంది. కొబ్బరి పువ్వు మధుమేహంతో సంబంధం ఉన్న లక్షణాలను మెరుగుపరచడం ద్వారా మధుమేహాన్ని నివారిస్తుంది. కొబ్బరి పువ్వు ఫ్రీ రాడికల్స్‌ను తొలగించడం ద్వారా క్యాన్సర్ నుండి శరీరాన్ని రక్షించడంలో సహాయపడుతుంది. కొబ్బరి పువ్వు కొలెస్ట్రాల్‌ను మెరుగుపరుస్తుంది, గుండె జబ్బులను నివారిస్తుంది. కొబ్బరి పువ్వు థైరాయిడ్‌ను నివారించడంలో సహాయపడుతుంది. కొబ్బరి పువ్వు జుట్టును బలంగానూ, నల్లగా ఉంచడంలో సహాయపడుతుంది. కొబ్బరి పువ్వు చర్మం దతలు, చిన్న మచ్చులు, నల్ల మచ్చలను నివారిస్తుంది, సూర్యరశ్మి నుంచి రక్షణ కల్పిస్తుంది. కొబ్బరి పువ్వు తినడం మూత్ర నాళాల ఇన్ఫెక్షన్లతో బాధపడేవారికి సహాయపడుతుంది. కొబ్బరి పువ్వు మూత్రపిండాలు, మూత్రాశయ ఇన్ఫెక్షన్ల నుండి రక్షించడంలో సహాయపడుతుంది. కొబ్బరి హార్మోన్ బ్యాలెన్సింగ్ ప్రయోజనాలు అందిస్తుంది. ఇందులోని కొవ్వు ఆమ్లాలు ప్రొజెస్టెరాన్, ఈస్ట్రోజెన్‌లను తొలగించడంలో సహాయపడతాయి, హార్మోన్ల సమతుల్యత చెక్కుచెదరకుండా ఉంటుంది. కొబ్బరి పువ్వు తినడం వల్ల ఇన్సులిన్ స్రావాన్ని మెరుగుపరుస్తుంది. డయాబెటిస్ లక్షణాలను తగ్గించడంలో సహాయపడుతుంది.


శ్రీశ్రీశ్రీ పోచమ్మ బోనాల పండుగ
శుభాకాంక్షలు
HAPPY Independence DAY
శాంతినగర్ కాలనీ
కాకుమాను సునీల్
తుర్కయంజాల్ మున్సిపల్ కౌన్సిలర్, తెలంగాణ పి.సి.సి. సభ్యులు
శ్రీనివాస్ రెడ్డి
రాములు


శ్రీశ్రీశ్రీ పోచ్చమ్మ తల్లి
బోనాల జాతరకు విచ్చేయుచున్న భక్తులకు
స్వాగతం - సుస్వాగతం
కాకుమాను సునీల్
తుర్కయంజాల్ మున్సిపల్ కౌన్సిలర్, తెలంగాణ పి.సి.సి సభ్యులు
కాకుమాను సునీల్, కౌన్సిలర్
తెలంగాణ పి.సి.సి సభ్యులు